వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

సోమవారం, 28 అక్టోబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ముగిసిన గ్రూప్-1 పరీక్షలు

**అఖరి రోజు 67.3 శాతం మంది హాజరు**

**అన్ని పరీక్షలకు హాజరైంది 67.17% మంది**

**1:50 నుంచి 1:37కు తగ్గిన పోటీ**

**హైదరాబాద్, అక్టోబరు 27:** రాష్ట్రంలో అత్యంత ఉత్కంఠ పరిస్థితుల మధ్య మొదలైన తెలంగాణలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన - 2వ పేజీలో

## శత్రువులతో చేతులు కలిపి అన్నపై కుట్రలా?

**జగన్ బెయిల్ రద్దు కోసమే ఇదంతా: విజయసాయిరెడ్డి**

**హైదరాబాద్ సిటీ, అక్టోబరు 27:** శత్రువులతో చేతులు కలిపి అన్న జగన్‌పై కుట్రలు పన్నడం ఎవరి కోసమని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. తండ్రి మరణానికి కారణమైన చంద్రబాబు, కాంగ్రెసతో చేతులు కలపడం అత్యంత బాధాకరమన్నారు. జగన్ బెయిల్‌ను రద్దు చేయించేందుకు ఇదంతా చేస్తున్నారని - మిగతా 2వ పేజీలో

# కేటీఆర్ బావ మరిది ఫామ్ హౌస్‌లో రేవ్ పార్టీ?





**రాజ్ పాకాల సన్నిహితుడు విజయ్‌కి కొకైన్ పాజిటివ్**

**రాజ్ ఇస్తేనే తీసుకున్నా: విజయ్**

**జన్వాడ ఫాంహౌస్‌లో అనుమతి లేకుండానే పార్టీ**

**స్థానికుల ఫిర్యాదుతో ఎస్‌వోటీ పోలీసుల దాడి**

**పార్టీలో 22 మంది పురుషులు.. 16 మంది మహిళలు**

**భారీగా విదేశీ మద్యం స్వాధీనం**

**పోలీసుల అదుపులో విజయ్.. పరారీలో రాజ్ పాకాల**

**శంకర్‌పల్లి, అక్టోబరు 27:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఇచ్చిన పార్టీలో డ్రగ్స్ వాడినట్లు తేలడం కలకలం సృష్టించింది! రాజ్ పాకాల సన్నిహితుడు, వ్యాపార భాగస్వామి అయిన విజయ్ మద్దూరి కొకైన్ తీసుకున్నారు! తొలుత బుకాయించిన విజయ్.. మూత్ర పరీక్షలో కొకైన్ తీసుకున్నట్లు తేలడంతో రాజ్ (రాజేంద్ర ప్రసాద్) పాకాల ఇస్తేనే తాను డ్రగ్ తీసుకున్నట్లు చెప్పడం గమనార్హం! విజయ్ వాంగ్మూలం ఈ కేసులో కీలకంగా మారనుంది. పార్టీలో కొకైన్ ఎలా వచ్చిందనే విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన జన్వాడ 'ఫాంహౌస్ పార్టీ'కి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. తమ ప్రాంతంలో పెద్దపెద్ద శ బ్దాలతో కొందరు పార్టీ చేసుకుంటూ ఇబ్బంది కలిగిస్తున్నారంటూ రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడకు చెందిన వ్యక్తులు కొందరు శనివారం రాత్రి 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. దీంతో మోకిల, శంకర్‌పల్లి, నార్సింగి, ఎస్‌వోటీ పోలీసులు నార్సింగి ఏసీపీ రమణగౌడ్ ఆధ్వర్యంలో జన్వాడలోని రాజ్ పాకాల ఫాంహౌసపై దాడులు నిర్వహించారు. పోలీసుల సోదాల్లో విదేశీ మద్యంతో పాటు క్యాసినో ఆట వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురికి డ్రగ్ పరీక్షలు నిర్వహించారు. పార్టీలో అనుమతి లేకుండా వినియోగిస్తున్న విదేశీ మద్యం 7.6 లీటర్లు, ఐఎంఎఫ్ఎల్ మద్యం 8.1 లీటర్లు, బీర్లు 6 లీటర్లను స్వాధీనం చేసుకున్నారు. పార్టీలో 22 మంది పురుషులు, 16 మంది మహిళలు పాల్గొన్నారు. వీరందరికీ అక్కడే డ్రగ్ టెస్టులు చేసేందుకు ప్రయత్నించగా మహిళలు నిరాకరించారు. అయితే పురుషులందరికీ డ్రగ్ టెస్టులు నిర్వహించగా విజయ్ మద్దూరికి పాజిటివ్ వచ్చింది. విజయ్ తొలుత మూత్ర పరీక్షకు సహకరించలేదు. పోలీసులను ముప్పతిప్పలు పెట్టారు. తర్వాత పోలీసులు మూత్రంతో పాటు రక్తపరీక్షలు కూడా నిర్వహించారు. చివరకు పాజిటివ్ రావడంతో తాను ఇటీవలే విదేశాల నుంచి వచ్చానని, అక్కడ కొకైన్ తీసుకుని ఇండియాకు వచ్చానని విజయ్ పోలీసులను తప్పుదోవ పట్టించే యత్నం చేశాడు. మూత్ర పరీక్షలో పాజిటివ్ రావడంతో అతని గుట్టురట్టయింది. డ్రగ్స్ తీసుకుంటే 24 గంటల్లోపు అయితేనే మూత్ర పరీక్షలో తేలుతుంది. అంతకు మించితే రక్తపరీక్షలు చేస్తారు. గోళ్లు, వెంట్రుకల్లో డ్రగ్స్ ఆనవాళ్లు 3 నుంచి 6 నెలల దాకా ఉంటాయని నిపుణులు తెలిపారు. మూత్ర పరీక్షలోనే పాజిటివ్‌గా రావడంతో విజయ్‌ను అదుపులోకి తీసుకున్న మోకిల పోలీసులు... ఎన్‌డీపీఎస సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. మిగిలిన వారి వివరాలు తీసుకొని



## ఫాంహౌస్ ఎవరిదైనా వదలొద్దు: కిషన్‌రెడ్డి

**బావమరిది ఫంక్షన్‌కి కేటీఆర్ వెళ్లలేదా?**

**సుద్దపూస.. ఇప్పుడేమంటాడో?: సంజయ్**

**సుద్దపూస.. ఇప్పుడేమంటాడో?**

**కేటీఆర్ బావమరిది ఫాంహౌస్‌లోనే రేవ్ పార్టీలా?**

**పోలీసులే టిల్లును తప్పించారు: బండి సంజయ్**

**రేవంత్, కేటీఆర్ కుమ్మక్కయ్యారు: రఘునందన్**

**హైదరాబాద్/గజ్వేల్, అక్టోబరు 27:** జన్వాడ ఫాంహౌసలో రేవ్ పార్టీపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫాంహౌస్ ఎవరిదైనా దర్యాప్తు జరపాల్సిందేనన్నారు. రాజకీయాలకు అతీతంగా దర్యాప్తు జరగాలని, చట్టాన్ని తనపని తాను చేసుకోనివ్వాలని ప్రభుత్వానికి సూచించారు. దొంగ వీడియోలు తీసి దేశవ్యాప్తంగా జడ్జిలకు పంపిన చరిత్ర ఉన్న బీఆర్ఎస్ కూడా ఇప్పుడు తమపై డ్రగ్స్ కేసులు అక్రమంగా పెడుతున్నారంటూ పెడబొబ్బలు పెడుతోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఫాంహౌస్ ఫైల్స్ పేరిట ఐదు గంటల పాటు - మిగతా 2వ పేజీలో



## మూసీ ప్రక్షాళనతోనే భావితరాలకు మనుగడ

**దీనికయ్యే ఖర్చు పర్యాటకంతో తిరిగొస్తుంది**

**వ్యతిరేకించే బీఆర్ఎస్, బీజేపీ నేతలను గ్రామాల్లోకి రాకుండా తరిమికొట్టాలి**

**మూసీ పునరుజ్జీవానికే భగీరథ యత్నం**

**భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి**

**మానాయికుంటలో రైతుల సమ్మేళనం**

**మోత్కూరు/శాలిగౌరారం, అక్టోబరు 27:** మూసీ నదిని ప్రక్షాళన చేస్తేనే భావితరాలకు మనుగడ ఉంటుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళనకు మద్దతుగా యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం మానాయికుంటలోని మూసీ వంతెనపై తుంగతుర్తి ఎమ్మెల్యే సామేలు అధ్యక్షతన నిర్వహించిన రైతుల ఆత్మీయ సమ్మేళనంలో - 2లో



## పోలీసుల సస్పెన్షన్‌తో ఉద్రిక్తం

**రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు**

**కానిస్టేబుళ్ల సస్పెన్షన్ ఎత్తివేయండి: హరీశ్**

**నేడు కోమటిరెడ్డి దృష్టికి పోలీసుల సమస్యలు?**


**హైదరాబాద్/గజ్వేల్, అక్టోబరు 27:** రాష్ట్రంలో 'ఒకే పోలీస్' విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆదివారం వివిధ బెటాలియన్ పోలీసులతో పాటు వారి కుటుంబసభ్యులు, చిన్నారులు నిరసనలు చేపట్టారు. సస్పెండ్ చేసిన 39 మంది సిబ్బందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ ఎత్తివేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 17వ బెటాలియన్ పోలీసులు ఆందోళన చేపట్టారు. లేనిపక్షంలో తమను కూడా సస్పెండ్ చేయాలని ధర్నా చేశారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పోలీసు వ్యవస్థను ఇక్కడ కూడా అమలు చేయాలని కోరడం తప్పా అని ఆవేదన వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా - మిగతా 2వ పేజీలో

## ఫ్రీ బస్సు స్కీమ్.. భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు



**ఖమ్మం:** తెలంగాణలో ఉచిత బస్సు పథకంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళలు ఉచితంగా ప్రయాణించడం వల్ల ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందన్నారు. ఖమ్మంలో ఆదివారం(అక్టోబర్ 27) జరిగిన ఓ కార్యక్రమంలో భట్టి మాట్లాడుతూ'మహిళలను వ్యాపారవేత్తలుగా చేయడం ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలను మహిళల కోసమే ప్రారంభించింది. మహిళల కోసం రూ.500కు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. రాష్ట్రంలో ఉన్న మహిళలందరూ ఆర్థికంగా బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. మహిళల భవిష్యత్తు ఈ రాష్ట్ర భవిష్యత్తు.

## 'సాగర్' రెండు గేట్ల నుంచి నీటి విడుదల



**589.70 అడుగులున్న ప్రాజెక్టు నీటిమట్టం**

**'పులిచింతల' 2 గేట్ల నుంచి నీటి విడుదల**

**కృష్ణా, తుంగభద్ర నదులకు తగ్గిన వరద**

**నాగార్జునసాగర్, కేతేపల్లి, మేళ్లచెర్వు, గద్వాల, అక్టోబరు 27 :** నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెం డు గేట్ల నుంచి రెండ్రోజులుగా నీరు విడు దలవుతోంది. ఎగువనున్న శ్రీశైలం ప్రాజెక్టు కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తూ 67,403 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు - మిగతా 2వ పేజీలో

## డ్రగ్స్ దొరకకుండానే కేసులా



**ఫాంహౌస్ ఘటన పక్కా స్కెచ్: హరీశ్‌రావు**

**కుటుంబ ఫంక్షన్లు చేసుకునే స్వేచ్ఛ కూడా లేదా?**

**రేవ్ పార్టీ జరిగినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారు**

**రేవంత్ అవినీతి ఎత్తిచూపినందుకే అక్రమ కేసులు**

**రేవంత్ రెడ్డి కుట్రపూరిత చర్యకు పాల్పడ్డారు**

**జైళ్లకు పంపినా.. ప్రజల కోసం పోరాటం ఆపం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, అక్టోబరు 27:** బంధువులు, కుటుంబ సభ్యులతో జరుపుకున్న ఫంక్షన్‌ను రాజకీయ కక్షతో రేవ్ పార్టీగా చిత్రీకరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆదివారం నందినగర్‌లోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, రేవంత్‌రెడ్డి చేస్తున్న అక్రమాలు, అవినీతిని ఎత్తి చూపుతున్నందుకే బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టి భయపెడుతున్నారని చెప్పారు. తన బావమరిది రాజ్‌పాకాల జన్వాడలో సొంత ఇల్లుకట్టుకొని అక్కడికి నివాసం మార్చిన సందర్భంగా జరిగిన ఫంక్షన్‌పై రేవంత్‌రెడ్డి కుట్రపూరిత చర్యకు పాల్పడ్డారన్నారు. ఒక కుటుంబం - మిగతా 2వ పేజీలో

# అధికారికంగా సదర్ సమ్మేళనం

## సదర్ సమ్మేళనంలో సీఎం రేవంత్ రెడ్డి

2లో

**హైదరాబాద్ సిటీ/కవాడిగూడ, అక్టోబరు 27:** మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా ప్రక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని, ఇందుకు యాదవ సోదరులు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్‌టీఆర్ స్టేడియంలో జరిగిన సదర్ సమ్మేళనానికి రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇకపై ప్రతి ఏడాది సదర్ సమ్మేళనాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని ఆయన ప్రకటించారు. కులీ కుతుబ్ షాహీ, నిజాంల కాలం నుంచి నగర నిర్మాణం, అభివృద్ధిలో యాదవులు మూల పురుషులుగా ఉన్నారని, - 2వ పేజీలో



సర్కార్
హైదరాబాద్
సోమవారం, 28 అక్టోబర్, 2024

# మూసీ ప్రక్షాళనతోనే భావితరాలకు మనుగడ

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేలు మందుల సామేల్, వేముల వీరేశంతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ ప్రక్షాళనను బీఆర్ఎస్, బీజేపీలు రాజకీయ కుట్రతో అడ్డుకోవడానికి చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకోవాలన్నారు. భావితరాల మనుగడ కోసం ఆత్మవిమర్శ చేసుకుని ప్రక్షాళనకు మద్దతుగా ఉండాలన్నారు. ప్రభుత్వం చేస్తున్నది మూసీ నది సుందరీకరణ కాదని, మూసీ పునరుజ్జీవం కోసం, మూసీ మురికి నుంచి ప్రజలను విముక్తి చేయడానికి భగీరథ ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతుంటే దరిద్రపు ఆలోచనలతో బీఆర్ఎస్, బీజేపీ విషప్రచారం చేస్తున్నాయన్నారు. సోషల్ మీడియాలో చిల్లర ప్రసంగాలు, ప్రచారాలు మానుకోవాలన్నారు. తాము ముగ్గురం ఈ ప్రాంతానికి చెందినవారమేనని, తమ చిన్నతనంలో మూసీలో చెలిమెలు తీసుకుని మంచినీరు తాగేవారమని, ఈ నీటిలో ఈత కొట్టేవారమని, ఇప్పుడు దుస్తులు కూడా ఉతకలేని దుస్థితి ఏర్పడిందన్నారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ ప్రక్షాళనకు సిద్ధమయ్యారన్నారు. మూసీ ప్రక్షాళనకు మద్దతుగా తాము ఇక్కడి నుంచే (మూసీ ఒడ్డు నుంచే) శంఖం పూరిస్తున్నామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తన హయాంలో 'హైదరాబాద్‌ను ఇస్తాంబుల్ చేస్తా, న్యూయార్క్ చేస్తా, లండన్ చేస్తా'నన్నాడు.. ఎందుకు చేయలేదు... ఇంట్ల పడుకుంటే అవుతాయా' అని కిరణ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయాలని, ఆ తర్వాత అందరూ అభివృద్ధికి సహకరించాలన్నారు. మూసీ ప్రక్షాళనకు చేస్తున్న వ్యయం పర్యాటకం ద్వారా ప్రభుత్వానికి తిరిగివస్తుందన్నారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటుచేసిన మూసీ రివర్ ప్రాజెక్టు, దానికి కేటాయించిన నిధులు ఏమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మూసీ ప్రక్షాళన చేస్తానంటే తప్పు పడుతున్న కేటీఆర్, హరీశ్... కేసీఆర్ మూసీని ప్రక్షాళన చేస్తానన్నప్పుడు ఒప్పెలా అయ్యిందో చెప్పాలన్నారు. మోదీ గంగా నది ప్రక్షాళన చేస్తే మంచి, రేవంత్‌రెడ్డి మూసీని ప్రక్షాళన చేస్తే చెడు ఎలా అవుతుందో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, సంజయ్ చెప్పాలన్నారు. మూసీ ప్రక్షాళనను వ్యతిరేకించే బీఆర్ఎస్, బీజేపీ నాయకులను గ్రామాల్లోకి రాకుండా తరిమికొట్టాలన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లా ప్రజలు గొంతువిప్పి మద్దతు ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ మూసీని ప్రక్షాళన చేయడం ఈ ప్రాంత రైతుల అదృష్టమన్నారు. ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మూసీ ప్రక్షాళనకు రూ.16కోట్లు ఖర్చు పెట్టినట్లు లెక్కలు చూపించి ప్రజలను మోసం చేసిందన్నారు.

# అధికారికంగా సదర్ సమ్మేళనం

(మొదటి పేజీ తరువాయి)

మూసీలో గడ్డి చేలు యాదవ సోదరులవే అని ఆయన గుర్తు చేశారు. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని రేవంత్ చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్‌లో అంజన్ కుమార్ యాదవ్ ఓడిపోయినా యాదవ సోదరుల నాయకత్వం ఉండాలని, ఆయన కుమారుడు అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభకు పంపామని రేవంత్ తెలిపారు. యాదవులకు రాజ్యసభలో ప్రాతినిధ్యం ఉండాలని, సోనియా, రాహుల్‌ను ఒప్పించి అనిల్‌కు అవకాశం కల్పించామన్నారు. ముమ్ముందు యాదవ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తామని, కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. యాదవులకు ఏ అవసరం వచ్చినా.. ప్రభుత్వం అండ అవసరమని భావించినా.. స్వేచ్ఛగా తన దగ్గరకు రావాలని రేవంత్ సూచించారు. లక్ష్మీపూజ సందర్భంగా సదర్ ఉత్సవాలు నిర్వహించడం తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణమన్నారు. పశు సంపదను దేవుళ్లతో సమానంగా పూజిస్తోన్న సంస్కృతి దేశానికి ఆదర్శమని రేవంత్ చెప్పారు. కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### స్టెప్పులేసిన రేవంత్‌రెడ్డి

సదర్ సమ్మేళనంలో రేవంత్‌రెడ్డి స్టెప్పులేశారు. యాదవ సోదరుల విజ్ఞప్తి మేరకు అంజన్‌కుమార్‌యాదవ్, అనిల్‌కుమార్ యాదవ్‌లతో కలిసి చేతిలో హాకీ స్టిక్ పట్టుకొని నృత్యం చేశారు. సమ్మేళనంలో పాల్గొన్న వారు కూడా హుషారుగా స్టెప్పులేశారు. ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో డప్పు వాయిద్యాలకు అనుగుణంగా దున్నపోతుల విన్యాసాలు, యాదవ సోదరుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. యాదవుల పాటలు, నృత్యాలు, డప్పు వాయిద్యాలతో ఇందిరాపార్కు ధర్నా చౌక్ హోరెత్తింది.

# పోలీసుల సస్పెన్షన్‌తో ఉద్రిక్తం

(మొదటి పేజీ తరువాయి)

గుడిపేట 13వ బెటాలియన్‌లోని నలుగురు కానిస్టేబుళ్లు, ఒక హెడ్ కానిస్టేబుల్‌పై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కమాండెంట్ రాములుకు వినతిపత్రం అందించారు. తమిళనాడు, కర్ణాటకలో ఉన్న పోలీస్ విధానాన్ని అమలు చేయాలని వరంగల్ 4వ బెటాలియన్ సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రధాన ద్వారం ముందు బైఠాయించి ధర్నా చేశారు. 'టీజీఎస్పీ వద్దురా... ఏక్ పోలీసు ముద్దురా' అంటూ ఆదివారం రాత్రి నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి 7వ బెటాలియన్ కానిస్టేబుళ్లు కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. నల్లగొండలోని అన్నెపర్తిలో గల 12వ బెటాలియన్ పోలీసుల నిరసనలు నాలుగో రోజూ కొనసాగాయి. బెటాలియన్ ప్రధాన ద్వారం వద్ద పోలీసులు, కుటుంబసభ్యులు ఆందోళన చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో అంబేద్కర్ విగ్రహం ముందు 3వ బెటాలియన్ కానిస్టేబుళ్లు కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. సోమవారం కూడా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టనున్నట్లు టీజీఎస్పీ సిబ్బంది తెలిపారు. కాగా, యూనిఫామ్‌తో నిరసనలో పాల్గొన్న పోలీసులపై రాష్ట్ర పోలీసు యంత్రాంగం చర్యలకు పూనుకుంది. శనివారం 39 మందిని సస్పెండ్ చేసింది. కాగా, బెటాలియన్ కానిస్టేబుళ్లపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డీజీపీ జితేందర్‌ను మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదివారం ఎక్స్ వేదికగా కోరారు. ఇప్పటికే ఉన్న నిబంధనలను ప్రభుత్వం ఆకస్మికంగా సవరించడం, తెలంగాణ స్పెషల్ పోలీసుల అభ్యర్థనలు పరిగణనలోకి తీసుకోకపోవడం తగదన్నారు. మానవతా దృక్పథంతో వారి సస్పెన్షన్‌ను ఉపసంహరించుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పోలీసు కుటుంబాలు రోడ్డెక్కడం చరిత్రలో మొదటిసారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. టీజీఎస్పీ కానిస్టేబుళ్ల పనిభారాన్ని పెంచుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోను రద్దు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని డిమాండ్ చేశారు.

### నేడు మంత్రి కోమటిరెడ్డి దృష్టికి సమస్యలు?

నల్లగొండలోని 12వ బెటాలియన్ పక్కనే ఉన్న మహాత్మగాంధీ వర్సిటీ ప్రధాన క్యాంప్‌సకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం రానున్నారు. ఈ నేపథ్యంలో పోలీసు కుటుంబాలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# కేటీఆర్ బావ మరిది ఫామ్ హౌస్‌లో రేవ్ పార్టీ?

(మొదటి పేజీ తరువాయి)

వదిలేశారు.

### రాజ్ పాకాల ఇస్తేనే కొకైన్ తీసుకున్నా..

రాజ్ పాకాల కోరిక మేరకే తాను కొకైన్ తీసుకున్నట్లు విజయ్ చెప్పినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. కొత్తగా నిర్మించిన ఫాంహౌస్‌లో దీపావళి పార్టీకి రమ్మని రాజ్ పాకాల తనను ఆహ్వానించాడని విజయ్ తెలిపారు. ఆయనే కొకైన్ ఇచ్చినట్లు చెప్పారు. అలాగే తరచూ తాము వీకెండ్ పార్టీల్లో డ్రగ్స్ తీసుకుంటామని కూడా వెల్లడించారు. అలాగే పోకర్ కాయిన్స్‌తో ఆడుకుంటామని తెలిపారు. దీంతో విజయ్ ఇచ్చిన వాంగ్మూలం కేసులో కీలకంగా మారనుంది. వీరికి కొకైన్ ఎలా వచ్చింది? ఎవరి దగ్గర నుంచి కొనుగోలు చేశారనే దానిపై పోలీసులు కూపీ లాగుతున్నారు. ఆ పార్టీలో ఇంకా ఎవరైనా పాల్గొని, దాడులకు ముందే అక్కడి నుంచి పరారయ్యారా? అనే కోణంలోనూ విచారిస్తున్నారు.

### క్యాసినో ఆట వస్తువుల స్వాధీనం..

ఫాంహౌసలో నిర్వహించిన పార్టీలో క్యాసినో ఆట ఆడేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిసింది. క్యాసినో ఆటకు ముంబై, గోవా నగరాలతో పాటుగా నేపాల్, థాయిలాండ్ దేశాలు



ప్రముఖమైనవి. తెలంగాణలో ఇలాంటి ఆటలపై నిషేధం ఉంది. ఫాంహౌస్ పార్టీలో క్యాసినో ఆట వస్తువులను స్వాధీనం చేసుకోవడం ఆందోళన కలిగించే విషయం. ప్లేయింగ్ కార్డులు, క్యాసినో ఆట వస్తువులు ఉండడంతో ఫాంహౌస్ యజమాని రాజ్ పాకాలతో పాటు విజయ్ మద్దూరిపై గేమింగ్ యాక్టు కింద కేసు నమోదైంది.

### రాజ్ పాకాల ఎక్కడ?

కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న రాజ్ పాకాల పరారీలో ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఆదివారం ఆయన్ని మోకిల పోలీస్ స్టేషన్‌కు రావాలని ఫోన్‌లో విచారణకు పిలిచారు. అలాగే ఎక్సైజ్ పోలీసులు కూడా విచారణకు రావాలని ఆదేశించారు. కానీ, ఆయన ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకొని.. విచారణకు రాలేదు. దీంతో పోలీసులు వారెంట్ జారీ చేయాలని నిర్ణయించారు.

**ఎవరీ విజయ్?:** విజయ్ మద్దూరి.. రాజ్ పాకాలకు అత్యంత సన్నిహితుడు. ఫ్యూజన్ ఏఐఎక్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ చైర్మన్‌గా ఉన్నారు. రాజ్ పాకాలకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ కంపెనీ (ఈటీజీ గ్లోబల్ సర్వీసు)కి సీఈవోగా ఉన్నారు. పలు కంపెనీలకు ప్రపంచవ్యాప్తంగా బిజినెస్, మార్కెటింగ్‌లు చేసిన అనుభవం ఉంది. దీంతో ఆయన ఇక్కడ కొన్ని కంపెనీలకు సలహాదారుడిగా ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే హైదరాబాద్ ఫుట్‌బాల్ ఐఎస్ఎల్ టీమ్‌కు సహ యజమానిగా కొనసాగుతున్నారు. సినీ, రాజకీయ ప్రముఖులతో విస్తృత సంబంధాలు ఉన్నాయి. రాజ్ పాకాల నిర్వహించే వీకెండ్ పార్టీల్లో తరుచూ విజయ్ పాల్గొంటాడని పోలీసులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే రాజ్ పాకాల గడిచిన 12 ఏళ్లలో మొత్తం 20 కంపెనీల్లో డైరెక్టర్‌గా ఉన్నారు. ఇందులో మూడు మినహా మిగతావన్నీ 2014 తర్వాత ఏర్పాటైనవే కావడం గమనార్హం. ప్రస్తుతం ఆయన 8 కంపెనీల్లో డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. ఈ కంపెనీల నిర్వాహణ, వ్యాపార కార్యకలాపాల్లో విజయ్ కీలకంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# డ్రగ్స్ దొరకకుండానే కేసులా

(మొదటి పేజీ తరువాయి)

తమ బంధువులతో దావత్ చేసుకోవడానికి కూడా ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాలా? కుటుంబ ఫంక్షన్‌లు చేసుకునేందుకు కూడా ఈ రాష్ట్రంలో స్వేచ్ఛ లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. జన్వాడలో ఫంక్షన్ జరిగిన ప్రదేశం ఫామ్ హౌస్ కాదని తన బావమరిది రాజ్‌పాకాల ఇల్లు అని ఆయన వెల్లడించారు. శనివారం రాత్రి 11గంటల నుంచి అక్కడ రేవ్‌పార్టీ జరిగినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారని, అసలు రేవ్ పార్టీ అర్థం తెలుసా? అని ఆయన ప్రశ్నించారు. ఆ ఫంక్షన్‌లో 70 ఏళ్ల తన అత్తమ్మ, రెండేళ్లు, నాలుగేళ్లు, ఏడేళ్ల పిల్లలు, భార్యభర్తలు, కుటుంబ సభ్యులు ఉన్నారని, పురుషులు, మహిళలు అంటూ వేరు చేసి దాన్ని మరోరకంగా చిత్రించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్, సీఐ.. స్నిఫర్ డాగ్స్‌తో సహా అక్కడికి వెళ్లామని, తనిఖీల్లో ఎటువంటి డ్రగ్స్ లభించలేదని చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. అక్కడ మూత్ర పరీక్షలు చేశారని, తన బావమరిదితో సహా.. 14 మందికి టెస్ట్ చేస్తే ఒకరికి పాజిటివ్ వచ్చిందన్నారు. ఆ వ్యక్తి ఎక్కడ డ్రగ్స్ తీసుకున్నారో తేల్చాల్సింది సంబంధిత విభాగాలేనన్నారు. డ్రగ్స్ కూడా లభించని ప్రదేశంలో.. 4 విదేశీ మద్యం బాటిళ్లు ఉండాల్సిన చోట 8 బాటిళ్లు ఎక్కువగా ఉన్నాయని కేసు పెట్టామన్నారని కేటీఆర్ చెప్పారు. సాయంత్రానికే మొత్తం మారిపోయిందంటున్నారని, డ్రగ్స్‌కు సంబంధించి 25, 27, 29 సెక్షన్ల కింద కేసులు పెట్టినట్లు తెలుస్తోందన్నారు. అక్కడ డ్రగ్స్ దొరకకుండానే ఈ కేసులు ఎలా పెడతారని కేటీఆర్ ప్రశ్నించారు. ఆ ఫంక్షన్ నుంచి 5 నిమిషాల ముందే తాను అక్కడి నుంచి వెళ్లినట్లు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని, తాను అక్కడే ఉన్నానని కొన్ని ప్రసార మాధ్యమాల్లో అసత్య ప్రచారం జరుగుతోందని, తన భార్యపై, కుటుంబ సభ్యులపై ఇష్టం వచ్చినట్లు ప్రసారం చేయడం ఏమాత్రం తగదన్నారు. శనివారం సాయంత్రం 7గంటలకు తాను మాజీ సీఎం కేసీఆర్ దగ్గర ఎర్రవెల్లిలో ఉన్నానని, ఆ తర్వాత హైదరాబాద్‌కు చేరుకొని తన ఇంట్లో కుమార్తెతో కొద్దిసేపు మాట్లాడి.. ఆ తర్వాత ఇంట్లోనే పడుకొని పోయానని.. ఆ ఫంక్షన్‌కు వెళ్లలేకపోయానని కేటీఆర్ వివరణ ఇచ్చారు. పొలిటికల్ బాంబులు పేలుతాయని కాంగ్రెస్ నాయకులు అంటే ఏదో అనుకున్నానని, ఇలా కుట్రపూరితమైన చర్యలకు పాల్పడతారని అనుకోలేదని కేటీఆర్ చెప్పారు. బీఆర్ఎస్ పార్టీని, తనను ఎదుర్కొలేక చివరకు తన బంధువులు, కుటుంబ సభ్యులను ఇబ్బంది పెడుతున్నారని ఇది వారి చేతగానితనానికి నిదర్శనమన్నారు. తమను జైల్లో పెట్టినా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరంతరం పోరాటం చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

# ఫాంహౌస్ ఎవరిదైనా వదలొద్దు: కిషన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

సినిమా చూపించారని గుర్తుచేశారు. నాడు కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకోగా, ఇప్పుడు కాంగ్రెస్ నేతలు సామూహికంగా దోచుకుంటున్నారని, రాష్ట్రాన్ని భ్రష్టుపట్టిస్తున్నారని దుయ్యబట్టారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. గడిచిన పది నెలల్లో జరిగిన ఒప్పందాలు, చేసిన అప్పులు, ఆస్తుల వివరాలతో మొత్తం ఆర్థిక పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క హామీని కూడా అమలు చేయలేని దుస్థితిలో ఉన్న ప్రభుత్వం, లక్షా యాభై వేల కోట్లతో మూసీ ప్రక్షాళన చేస్తామంటూ ఎగిరెగిరి పడుతోందని దుయ్యబట్టారు. తెలంగాణకు కేంద్రం అన్యాయం చేసిందంటూ కేసీఆర్ పదేళ్లు మాట్లాడగా.. ఇప్పుడు సీఎం రేవంత్ కూడా అదే పల్లవి ఎత్తుకున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

### సుద్దపూస.. ఇప్పుడేమంటాడో..?: సంజయ్

జన్వాడ ఫాంహౌసలో రేవ్ పార్టీపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ట్విటర్ టిల్లు సహా ఆయన కుటుంబ సభ్యుల పాస్‌పోర్టులను సీజ్ చేయాలని, ఈ కేసు నుంచి ట్విటర్ టిల్లును, ఆయన కుటుంబ సభ్యులను తప్పించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సీసీ ఫుటేజీలను వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. ట్విటర్ టిల్లు బామ్మర్ది ఫాంహౌస్ 'రేవ్ పార్టీ' కేసును నీరుగార్చే కుట్ర మొదలైందని సంజయ్ ఓ ప్రకటనలో ఆరోపించారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్న వాళ్లు కూడా ఈ పార్టీలో ఉన్నట్లు తెలిసిందని.. కొందరు పోలీసులు కావాలనే టిల్లును తప్పించారని ఆరోపించారు. హోంశాఖ సీఎం వద్దే ఉన్నా ఎందుకు సమగ్ర విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని తాము చెబుతున్నది నిజమేనని మరోసారి రుజువైందన్నారు. "తెలంగాణలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మారుస్తామన్న ప్రభుత్వ ప్రకటనలన్నీ డొల్లేనా? డ్రగ్స్ రహిత రాష్ట్రమంటే కేటీఆర్ కుటుంబ సభ్యులను తప్పించడమేనా?" అంటూ ప్రశ్నలవర్షం కురిపించారు. "అక్రమ నిర్మాణాలంటూ పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్లను కూలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్మించిన ట్విటర్ టిల్లు ఫాంహౌసను ఇంతకాలం ఎందుకు కూల్చలేదు? జన్వాడ ఫాంహౌసలో దాచుకున్న ముఖ్యమైన ఫైళ్లన్నీ ఓ స్టార్ హోటల్‌కు తరలించారు. ఈ విషయం తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది? టిల్లు బామ్మర్ది ఫాంహౌసలో జరిగిన రేవ్ పార్టీలో ఆయన కుటుంబ సభ్యులున్నా ఉద్దేశపూర్వకంగా తప్పించారు. డ్రగ్స్ దొంగలు పారిపోయేలా చేశారు. దానికి సహకరించిన వ్యక్తులెవరు? ఇది పక్కా డ్రగ్స్ పార్టీయే. ట్విటర్ టిల్లు.. ఏమీ ఎరగనట్లు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో విచారణ జరిపితే ఆయన చావు తెలివి తేటలు బయటపడతాయి" అని సంజయ్ స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులతో సహా రేవ్ పార్టీలో పాల్గొన్న వారందరికీ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించాలన్నారు. "మీ సొంత బామ్మర్ది ఇంటి ఫంక్షన్ జరిగితే.. నువ్వు వెళ్లలేదంటే నమ్మేదెలా? ఆ ఫంక్షన్‌కు నీతోపాటు మరో ఇద్దరు ఎమ్మెల్యేలు వెళ్లారా? లేదా? నువ్వే సొంతంగా డ్రైవ్ చేసుకుంటూ వెళ్లింది నిజమా? కాదా?" చెప్పాలంటూ సంజయ్.. కేటీఆర్‌ను ప్రశ్నించారు. కేటీఆర్ తన ఫ్యామిలీని అడ్డుపెట్టుకుని అక్కడి నుంచి తప్పించుకున్నది నిజమా కాదా? చెప్పాలని డిమాండ్ చేశారు. మీ బామ్మర్ది ఫంక్షన్‌కు తెలంగాణవాదానికి ముడిపెడతావేంటి? దీని వెనక మతలబేంటి? మామూలు ఫంక్షన్ అయితే డీజీపీతో మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడాల్సిన అవసరం ఏమొచ్చింది? అని నిలదీశారు.

### ఫాంహౌస్ సీసీ పుటేజీ బయటపెట్టాలి

జన్వాడ ఫాంహౌస్ సీసీ పుటేజీ బయటపెట్టాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. జన్వాడ ఫాంహౌసలో రేవ్ పార్టీనో లేక 'రావు'ల పార్టీనో జరిగినట్లు తెలిసిందని, ఈ ఫాంహౌస్ సీసీ పుటేజీని పోలీసులు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ చుట్టూ వారాంతాలు వచ్చాయంటే రేవ్ పార్టీలని, రావు పార్టీలని.. విదేశీ మద్యంతో పాటు కొకైన్, డ్రగ్స్ తీసుకొచ్చి డ్రగ్స్ మాఫియాను పెంపొందిస్తున్నారని ఆరోపించారు. జన్వాడ ఫాంహౌసలో వీఐపీల పిల్లలు ఉన్నారని వార్తలు వస్తున్నాయని, సీఎం రేవంత్‌రెడ్డి వారితో కుమ్మక్కు కాకపోతే వెంటనే సీసీటీవీ పుటేజీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# శత్రువులతో చేతులు కలిపి అన్నపై కుట్రలా?

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. అన్నను వేటాడి, వెంటపడి విషపు కాటు వేసే చెల్లెమ్మను ఎక్కడా చూడలేదన్నారు. ఆదివారమిక్కడ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. షర్మిలది ఆస్తి తగాదా కాదని, అధికారం కోసం తగాదా అని అన్నారు. మీడియా సమావేశాలు 95 శాతం జగన్‌ను తిట్టేందుకే పెడుతున్నారని చెప్పారు. శత్రువులకు మేలు చేసేందుకు సొంత అన్నకు అన్యాయం చేసే వాళ్లను తానెక్కడా చూడలేదన్నారు. వైఎస్ చనిపోవడానికి కారకులెవరో గుండెపై చేయి వేసుకుని చెప్పాలని షర్మిలను డిమాండ్ చేశారు. తల్లిని, చెల్లిని కోర్టుకు ఈడ్చారని అంటున్నారని.. దీనికి వంద శాతం కారణం షర్మిల కాదా అని ప్రశ్నించారు. 'మీరు ఎవరి కోసం కన్నీళ్లు పెట్టుకున్నారు..? ఆ కన్నీళ్లకు విలువ లేదు.. వైఎస్ ఆత్మ క్షోభిస్తుంది..' అని వ్యాఖ్యానించారు.

# 'సాగర్' రెండు గేట్ల నుంచి నీటి విడుదల

(మొదటి పేజీ తరువాయి)

వదులుతున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ఆదివారం సాయంత్రానికి 589.70 అడుగులుగా ఉంది. సాగర్ కుడి, ఎడమకాల్వలు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం, ఎస్ఎల్‌బీసీ, వరదకాల్వ, రెండు క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 64,472 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా ఎగువ నుంచి 67,403 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ఇక 645 అడుగుల పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల మూసీ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 643.80 అడుగులు ఉంది. ఆదివారం సాయంత్రానికి 702.69 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. రెండు రోజులుగా ఒక గేటు నుంచి నీటిని విడుదల చేస్తుండగా.. ఆదివారం మూడో నంబర్ గేటును అడుగుమేర ఎత్తి 650.34 క్యూసెక్కుల నీటిని.. సీపేజీ, లీకేజీలు, ఆవిరి రూపంలో 53.35 క్యూసెక్కుల నీరు కలిసి మొత్తం 703.69 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో కొనసాగుతుంది. కాగా పులిచింతల ప్రాజెక్టు 2 గేట్ల ద్వారా 28,222 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా ఆదివారం సాయంత్రానికి 173.52 అడుగులు ఉంది. మరోవైపు కర్ణాటకలో వర్షాలు తగ్గిపోవడంతో కృష్ణా, తుంగభద్ర నదులకు వరద తగ్గుతోంది. ఆదివారం జూరాల కు 47వేల క్యూసెక్కుల వరద వస్తుండగా, 4గేట్ల ద్వారా 16వేల క్యూసెక్కులు, జల విద్యుదుత్పత్తి ద్వారా 38,043క్యూసెక్కుల నీటిని శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. తుంగభద్ర డ్యామ్‌కు 17వేలక్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, గేట్లను మూసివేసి జల విద్యుదుత్పత్తి ద్వారా 5వేల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు 72వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, జల విద్యుదుత్పత్తి ద్వారా 67వేల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

# ముగిసిన గ్రూప్-1 పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

జీవో 29 వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందంటూ... దాన్ని రద్దు చేయాలన్న డిమాండ్‌తో తీవ్రరూపం దాల్చిన ఆందోళనలు, మరోవైపు పరీక్షలు నిర్వహించే తీరుతామన్న ప్రభుత్వ ధోరణి, ఇంకోవైపు పరీక్ష రద్దుపై అభ్యర్థులు వేసిన పిటిషన్‌పై సుప్రీంలో విచారణ... వీటన్నిటి మధ్య మరికొన్ని గంటల్లో పరీక్ష ప్రారంభమవుతుందనే వరకు ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. అయితే ఆఖరి ఘడియలో పరీక్ష నిలిపివేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించడంతో ఈ నెల 21వ తేదీన పరీక్షలు ప్రారంభమయ్యాయి. అదేరోజు పరీక్ష కావడం, అప్పటికే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నందున వాయిదా వేయడం సాధ్యం కాదని సుప్రీం వెల్లడించడంతో మిగిలిన అభ్యర్థులు పరుగుపరుగున పరీక్ష కేంద్రాలకు తరలివెళ్లారు. 21వ తేదీన మొదలైన పరీక్షలు ఆదివారంతో ముగిశాయి. వరుసగా ఏడు రోజుల పాటు మూడు జిల్లాల్లోని 46 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఆఖరి రోజున 21,151(67.3 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు. అంతకుముందు నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పరీక్ష నిర్వహణకు ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. మెయిన్స్‌కు ఎంపికైన మొత్తం 31,403 అభ్యర్థులకు గాను 21,093 మంది ఏడు పరీక్షలకు హాజరైనట్లు టీజీపీఎస్సీ వెల్లడించింది. దీంతో పూర్తి పరీక్షలకు హాజరైన అభ్యర్థుల శాతం 67.17గా నమోదైంది. ఇందులో హైదరాబాదు జిల్లా కేంద్రాల్లో కేటాయించిన 5,613 మందికి గాను 4,719 మంది అభ్యర్థులు అన్ని పరీక్షలకు హాజరయ్యారు. అలాగే రంగారెడ్డిలో 8,011కు గాను 5,505 మంది, మేడ్చల్- మల్కాజ్‌గిరిలో 17,779కు గాను 10,869 మంది అభ్యర్థులు హాజరైనట్లు కమిషన్ ప్రకటించింది. రాష్ట్రంలో 563 గ్రూపు-1 పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా జూన్‌లో ప్రిలిమనరీ పరీక్షను నిర్వహించింది. మొత్తం 4.03 లక్షల దరఖాస్తులు రాగా 3.02 లక్షల మంది ప్రిలిమ్స్‌కు హాజరయ్యారు. అందులో కనబరిచిన ప్రతిభ ఆధారంగా 1:50 నిష్పత్తిలో 31,403 అభ్యర్థులను మెయిన్స్‌కు ఎంపిక చేశారు. మెయిన్స్ పరీక్షలు మొదలయ్యాక తొలిరోజు హాజరైన అభ్యర్థులు 74శాతం కాగా క్రమంగా అది 67.3 శాతానికి తగ్గింది.

# టెక్నాలజీ, టెక్నిక్, ట్రైబలజీ అంశాలపై ఆర్థోపెడిక్ సర్జన్ల సదస్సు

హైదరాబాద్ :- అక్టోబర్ 27బీ( వాయిస్ టూ డే) : టెక్నాలజీ, టెక్నిక్, ట్రైబలజీ అంశాలపై ఆర్థోపెడిక్ సర్జన్లకు అవగాహన కల్పిస్తూ రెండు రోజుల సదస్సు ఆదివారం బంజారాహిల్స్ లోని పార్క్ హయ్యత్ హోటల్లో ముగిసింది. శనివారం ఆదివారం రెండు రోజులపాటు ప్లస్ ఆర్థోపెడిక్ మరియు ప్లస్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జాయింట్ రీప్లేస్మెంట్ లో ప్రస్తుతం ఉన్న కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీ, ఆధునిక ఇంప్లాట్స్ అనే అంశంపై నిర్వహించిన సదస్సును చీఫ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ ఎండి డాక్టర్ ఎ వీ గురవరెడ్డి, చెన్నై సిన్స్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్ పి సూర్యనారాయణలు సదస్సును ప్రారంభించారు.




సదస్సులో జాయింట్ రీప్లేస్మెంట్ శాస్త్ర చికిత్సలో సిరామిక్ ఇంప్లాంట్స్ ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు, సెరామిక్ ఇంప్లాంట్స్ ఉపయోగించడం వల్ల రోగికి ఇన్ఫెక్షన్లు తగ్గడం, పాలివెర్ తగ్గి ఇంప్లాంట్ లైఫ్ టైం పెరగడం వంటి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయనే విషయాలను తెలిపారు. విదేశాలనుంచి విచేసిన ఫ్యాకల్టీలు జర్మానికి చెందిన వాగ్నర్, స్విట్జర్లాండ్ కు చెందిన మార్టిన్ జిమర్మన్న మలేషియాకు చెందిన ఇజాన్ ఇంబ్రహీం, శ్రీలంక నుంచి విచ్చేసిన డాక్టర్ చందనలు పాల్గొని ఇంప్లాంట్ టెక్నాలజీలో వస్తున్న మార్పులు, ప్రయోజనాలు, వాటిని ఉపయోగించి శాస్త్ర చికిత్సలు చేయడం వల్ల రోగికి కలిగే లాభాల గురించి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ గురవారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం యంగ్ డాక్టర్లు ఓపిడికి వచ్చే రోగుల సమస్యలను కచ్చితంగా తెలుసుకుని మెరుగైన చికిత్సను అందజేయాలన్నారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ అఖిల్ దాడి, డాక్టర్ అవతార్ సింగులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ల ద్వారా ఆర్థోపెడిక్ సర్జన్లు చేసిన ప్రజెంటేషన్ లపై సదస్సులో చర్చించి, రోగికి మరింత మెరుగైన విధంగా చికిత్సలు ఎలా చేయాలనే అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. సదస్సులో 100 మందికి పైగా ఆర్థోపెడిక్ సజ్జనంలో పాల్గొన్నారు.

## మాంసం దుకాణాల సముదాయాన్ని పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్‌పల్లి, అక్టోబర్ 27(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ లోని మాంసం దుకాణాల సముదాయాన్ని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇక్కడ నిర్వహిస్తున్న ఈ విక్రయ కేంద్రాలు హౌసింగ్ బోర్డు ల్యాండ్ పరిధిలో ఉన్నాయని ఇటీవల బోర్డు ఖాళీగా ఉన్న తమ స్థలాల చుట్టూ ఫెన్సింగ్ వేసే కార్యక్రమాన్ని చేపట్టింది. దీంతో ఈ దుకాణాలను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనిపై దుకాణదారులు ఇన్చార్జి బండి రమేష్ కు సమస్యను విన్నవించారు. దీంతో ఈ మేరకు ఆయన ఈ ప్రాంతాన్ని సందర్శించారు. ఇక్కడ పరిస్థితి పై అధికారులతో మాట్లాడీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, కొప్పిశెట్టి దినేష్ కుమార్, ముగ్ధం, మాధురి రాము, శివ చౌదరి, బచ్చు మల్లీ ,సంధ్య, తదితరులు సీరియల్ నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలసి అభినందించిన శేరి సతీష్ రెడ్డి



కూకట్‌పల్లి, అక్టోబర్ 27(వాయిస్ టుడే) రాష్ట్రంలో విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి విచ్చేసిన రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మూసిని అభివృద్ధి చేయడంలో భాగంగా దక్షిణ కొరియాలోని సీయోల్ నగరంలోని చెంగేయే చూన్ నదిని తిలకించడానికి ఎమ్మెల్యేల ప్రతినిధి బృందంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెళ్లారు. అక్కడి నుండి రాష్ట్ర అభివృద్ధి గురించి మీడియాతో మాట్లాడిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దీపావళికి ముందే బాంబులు పేలుతాయని రాజకీయ ఉపన్యాసం చేశారు. దీంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ మేరకు ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, శేషగిరి నాయుడు, మొయిజ్.. తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లిబీ అక్టోబర్ 27(వాయిస్ టుడే) తెలంగాణ రాష ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతూ అసం బద్ధమైన కేసులు నమోదు చేయడంతో పాటు అక్రమంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ రాజ్ పాకాల తన కుటుంబ సమేతంగా తన నివాసంలో జరుపుకుంటున్న ఫంక్షన్(పార్టీ)ని చిలువలు పలువలుగా చేస్తున్న ప్రభుత్వ పెద్దల డైరెక్షన్ లో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. ఎక్కడో జరిగిన పార్టీని ఎక్కడో ఎవరికో ముడిపెట్టడం ద్వారా రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నిందననడంలో ఏమాత్రం సందేహం లేదన్నారు. రాజ్ పాకాల తన నివాసంలో తన తల్లీ పిల్లలతో పాటు ఇతర కుటుంబ సభ్యులతో కలిసి చేసుకున్న పార్టీని రేవ్ పార్టీ అంటూ ఫామ్ హౌస్ లో జరిగిందంటూ తప్పుడు మీడియాకు తప్పుడు సమాచారం ఇస్తూ కుటుంబ సభ్యులను కూడా అవమానకరంగా చిత్రీకరించే విధంగా పూర్తిగా కుట్రపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వ డైరెక్షన్ లో పోలీసులు వ్యవహారిస్తుండటాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో వారే తగిన ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. హైడ్రా తో పాటు మూసీ నదిలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రదిష్ట మూటగట్టు కోవడంతో దాని నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి అక్రమంగా కేసులు నమోదు చేస్తూ దుష్ట రాజకీయాలకు పాల్పడుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విమర్శించారు. ఓ ఇంటిలో జరిగిన ఫంక్షన్ ను బీఆర్ఎస్ పార్టీ పెద్దలకు ముడిపెట్టడాన్ని అడ్డుకుంటున్న ఎమ్మెల్యేలను, ఎంఎల్సీ లను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు.



## బీజేపీ పార్టీ సభ్యత్వానికి ప్రజల్లో విశేష స్పందన

### అర్బన్ జిల్లా కార్యదర్శి తూము శైలేష్ కుమార్


కూకట్ పల్లి, అక్టోబర్ 27(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ లో బీజేపీ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కార్యదర్శి తూము శైలేష్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షులు శిల్పా రెడ్డి పాల్గొని గడప గడప కు వెళ్లారు. అనంతరం కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు మనోహర్, శ్రీకర్ రావు, సద్గుణ రెడ్డి, బీసీ నాయకులు నాగరాజు, విజయ భవాని, శోభా రాజన్, బీజేవైఎం నాయకులు తూము ప్రణవ్, ఈ సాయి మరియూ వాసవి, శ్రీకాంత్, శేషరావు తదితరులు పాల్గొన్నారు.



## భారతి విద్యాలయ స్కూల్లో ఆకర్షణీయంగా ఎడ్యుకేషన్ ఎక్స్ పో

కూకట్ పల్లి : అక్టోబర్ 27(వాయిస్ టుడే) కూకట్పల్లి నియోజకవర్గం 124 ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ భారతి విద్యాలయ పాఠశాలలో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఎక్స్ పో ఆకర్షణీయంగా జరిగింది.శనివారం పాఠశాల ప్రాంగణం లో ఎల్.కె.జి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు వివిధ రకాల నమూనాలు,ప్రాజెక్ట్స్ తయారు చేసి తీసుకొని వచ్చారు.పిల్లలు తెచ్చిన నమూనాలను పాఠశాల ఛైర్మెన్ ఇంద్రసేన రెడ్డి,హెడ్మాస్టార్, ఉపాధ్యాయురాళ్లతో కలిసి సందర్శించారు.విద్యార్థులు వారు తెచ్చిన ఇన్నోవేటివ్ ల గురించి చక్కగా వివరించారు.అనంతరం ఛైర్మెన్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిలో ఉన్న ప్రతిభకు పదునుపెట్టడానికి ఇలాంటి ప్రదర్శనలు తోడ్పడుతాయని,పిల్లలు తెచ్చిన ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,తల్లితండ్రులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అది మా పూర్వీకుల నుండి సంక్రమించిన పట్టా భూమి, ప్రభుత్వ భూమి కాదు: వలియుద్దీన్ ఖాన్



రాజేంద్ర నగర్,ఆదివారం అక్టోబర్ 27, (వాయిస్ టుడే): శంషాబాద్ రెవిన్యూ పరిధిలోని సర్వే నంబర్ 626/1 లో గల ప్రైవేట్ భూమిని ప్రభుత్వ భూమి అని దుష్ప్రచారం చేయడం సరి కాదని ఎన్. ఎం. వలియోద్దీన్ ఖాన్ అతని న్యాయవాది మీర్ అహ్మద్ ఖాన్ తో కలిసి స్పష్టం చేశారు. శంషాబాద్ పట్టణంలోని సర్వే నంబర్ 626/1 లొ తమకు 12 ఎకరాల నాలుగు గుంటల భూమి ఉన్నదని వలియోద్దీన్ స్పష్టం చేశారు. ఈ భూమి తాత ముత్తాతల నుండి తమకు వారసత్వంగా సంక్రమించిందని ఆయన కోర్టు ఆర్డర్ ను తెలిపారు. సర్వే నంబర్ 626/1లో ఉన్న దాదాపు 340 చూపిస్తున్న వలియోద్దీన్ ఎకరాల భూమిని గతంలో కూడా స్వాధీనం చేసుకున్నదని తెలిపారు. కాగా తమకు చెందిన 12 ఎకరాల నాలుగు గంటల భూమిని మాత్రం హుడా అధికారులు స్వాధీనం చేసుకోలేదని తెలిపారు. దీనికి సంబంధించి హుడా అధికారులు జారీ చేసిన పంచనామా పత్రాలను చూపించారు. ఈ భూమికి సంబంధించి రెవెన్యూ. హెచ్ఎండిఏ . అధికారులతో తమకు కోర్టులో కేసు నడుస్తున్నదని తెలిపారు . కాగా స్థానికంగా ఉన్న కొందరు వ్యక్తులు తమ భూమిలో నుండి 3000 చదరపు గజాల భూమి ఇవ్వాలని బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. ఎందుకు తాము అంగీకరించకపోవడంతో ఈ స్థలం ప్రభుత్వాన్నిదని దుష్ప్రచారం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమను బెదిరిస్తూ ఇది ప్రభుత్వ భూమి అని దుష్ప్రచారం చేస్తున్న వారిపై ఆధ్యాయ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వలియోద్దీన్ ఖాన్. మీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. కరుణాకర్ రెడ్డి. పెద్ద రాము. శేఖర్ గుప్తా. కుమార్ యాదవ్. శ్రీనివాస్ రెడ్డి తదితరులపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సభ్యత నమోదు

జూబ్లీహిల్స్ 27 అక్టోబర్ (వాయిస్ టుడే) రహమత్ నగర్ డివిజన్ ఎస్పిఆర్ హిల్స్ లోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి జూబ్లీహిల్స్ కన్వీనర్ గంగరాజు ఎస్సీ మోర్చా కన్వీనర్ రాంధారి బాబు. కొలన్ సత్యనారాయణ. బంగారు ప్రశాంత్. పులిరామ్. లక్ష్మణ్. ఆనంద్. నరేష్. కాశి. అంబు. ఇతరులు పాల్గొన్నారు



## భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులను పంపిణీ

### కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 27(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ లో తెలంగాణ భవనిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రభుత్వ గుర్తింపు కార్డులు మరియు యూనియన్ గుర్తింపు కార్డులను భవన నిర్మాణ కార్మికులకు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులతో కలసి పీఏసీ ఛైర్మన్, అరికపూడి గాంధీ సహకారంతో కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుల ఉప్పలపాటి శ్రీకాంత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భవనిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తన్నీరు శ్రీరామ్, కమిటీ సభ్యులు వికాస్, మాధవ్, రమేష్, ఆనంద్ సోంబాబు, చిన్న ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్వర్గీయ జస్టిస్ అంబటి లక్ష్మణరావు లేని తీరనిలోటు

కూకట్‌పల్లి, అక్టోబర్ 27(వాయిస్ టుడే): మాజీ అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్వర్గీయ జస్టిస్ అంబటి లక్ష్మణరావు మరణం వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటు ఈ మేరకు వారిని స్మరించుకుంటూ నెక్లెస్ రోడ్ గ్రాండ్ లాన్ బాంక్వెట్ హాల్ లో ఏర్పాటు చేసిన సంతాప సభలో నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని తమ సంతాపం వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జస్టిస్ లక్ష్మణరావు మరణం వారి కుటుంబ సభ్యులతో పాటు న్యాయ వ్యవస్థలో ఈ సమాజానికి కూడా తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడబాల షణ్ముఖ మరియు పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.





## సమాజంలోని సాహిత్యాన్ని చదివినప్పుడే సినిమాల్లో గొప్ప పాటలు రాయగలం

### ప్రముఖ సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్

బాగ్‌లింగంపల్లి, అక్టోబర్ 27 (వాయిస్ టూ డే) : సమాజంలోని సాహిత్యాన్ని చదివినప్పుడే సినిమాల్లో గొప్ప పాటలు రాయగలమని ప్రముఖ సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ ( బిఎస్ఎ ) 7 వ తెలంగాణ రాష్ట్ర సదస్సు జరిగింది. అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం.గౌతమ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, గౌరవాతిథిగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాక్రిష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ మాట్లాడుతూ...సాహిత్య అవగాహనతోనే ఇండియన్ ఫైల్స్ అనే సినిమాలో గేయం రాయగా ఎంఎం.కీరవాణి పాడిన తిరిగి చూడు తిరిగి చూడు అనే పాట నాకు ఎన్నో అవార్డులను, ప్రశంసలను తెచ్చిపెట్టిందన్నారు. నల్లా రాధాక్రిష్ణ మాట్లాడుతూ... బహుజన సాహిత్యాన్ని మరింత ముందుకు తీసుకుపోవడం కోసం డిసెంబర్ 15 వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో 1000 మందితో జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ప్రపంచంలోని 8 దేశాల నుంచి, భారతదేశంలోని 27 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమి కర్నాటక రాష్ట్ర అధ్యక్షురాలు, రచయిత ఎన్‌పి.వెంకమ్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ఫణికుమార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మామిడాల సంతోష్‌రెడ్డి, నాజర్ పాష, విష్ణు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ల జీతాలు ఆపట్లేదు కానీ, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ ఎందుకు ఆపుతున్నారు

### ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్



సికింద్రాబాద్, అక్టోబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి మొదలుకొని ఎమ్మెల్యే ల వరకు జీతాలు తీసుకోవడం మాత్రం ఆపట్లేదు గాని విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్స్, ఫీజు రీయంబర్స్మెంట్ మాత్రం ఎందుకు ఆపుతున్నారని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నాచారం హెచ్ఎంటి నగర్ విచ్చేసిన సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించి, విద్యార్థుల ఫీజుల బకాయిలు గురించి రాష్ట్ర ప్రభుత్వాన్ని జరగబోయే అసెంబ్లీ సమావేశంలో నిలదీయాలని నీ కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేస్తాం అని హామీలు ఇచ్చి విద్యార్థులను మోసం చేస్తుందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల వ్యతిరేక ప్రభుత్వం అని విమర్శించారు.

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 8,300 కోట్ల రూపాయలు ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని-పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్ షిప్స్ పెంచి ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయక పోవడం వల్ల విద్యార్థులు వారి సర్టిఫికేట్ కోసం ప్రైవేటు, కార్పొరేట్ యాజమాన్యాలకు ఎంతో ఇబ్బందులతో డబ్బులు కట్టి సర్టిఫికెట్స్ తీసుకుని వస్తున్నారనీ, పై చదువులకు వెళ్ళలేని పరిస్థితి ఉందనీ, విద్యార్థుల కష్టాలు అర్థం చేసుకొని తక్షణమే పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో విద్యార్థినీ విద్యార్థులకు రోడ్లపై తీసుకొచ్చి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల మండల అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్ రావు, టి. అరుణ్,మనీష్, మ్యాథీన్స్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## యోధాస్‌కు మూడో విజయం

### 34-29తో గుజరాత్ జెయింట్స్‌పై యూపీ యోధాస్ గెలుపు

హైదరాబాద్, 2024 : ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో యూపీ యోధాస్ మూడో విజయం సాధించింది. ఆదివారం హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన గుజరాత్ జెయింట్స్, యూపీ యోధాస్ మ్యాచ్‌లో యోధాస్ 5 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. యూపీ యోధాస్ ఆటగాళ్లలో స్టార్ రెయిడర్ భవానీ రాజ్‌పుత్ ( 9పాయింట్లు), ఆల్‌రౌండర్ భరత్ (13 పాయింట్లు), డిఫెండర్ మహేందర్ సింగ్ ( 3 పాయింట్లు) సమిష్టి ప్రదర్శనతో చెలరేగారు. గుజరాత్ జెయింట్స్ తరపున రెయిడర్లు రాకేశ్ (8 పాయింట్లు), హిమాన్షు సింగ్ (9 పాయింట్లు) సూపర్ షోతో మెరిసినా ఆ జట్టుకు ఓటమి తప్పలేదు.



# ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ మీట్‌కు ముఖ్య అతిథిగా ఎంపీ వద్దిరాజు హాజరు



హైదరాబాద్ అక్టోబర్ 27 (వాయిస్ టూ డే) : వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటూనే సమాజ సేవ కూడా చేస్తే బాగుంటుందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. తెలంగాణ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం, సదస్సు నగరంలోని గాయత్రి ఫంక్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

రాష్ట్రంలో సుమారు కోటి ఇరవై లక్షల వంట గ్యాస్ వినియోగదారులు ఉన్నారని,వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు,ఆపదలో చిక్కుకున్న సందర్భాలలో సాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉంటుందన్నారు.కేవలం సంపాదనపైనే దృష్టి పెట్టకుండా అనుకోని విపత్తులు చోటు చేసుకున్నప్పుడు వెంటనే స్పందించి సహాయక చర్యల్లో పాల్గొనడం వల్ల అత్మ సంతృప్తి కూడా లభిస్తుందన్నారు. డిస్ట్రిబ్యూటర్స్ సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని,సంబంధిత కేంద్ర మంత్రితో రెండు మూడు సందర్భాలలో సమావేశం కూడా ఏర్పాటు చేయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.ప్రతి ఏటా డీలర్ షిప్ లైసెన్స్ రెన్యువల్ చేయించుకోవలసిన అవసరం లేకుండా గత ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన మేలును మర్చిపోకూడదన్నారు.

వంట గ్యాస్ కారణంగా ప్రమాదాలు చోటు చేసుకోకుండా సురక్షా పైపులను డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా అందజేయాల్సిన అవసరం ఉందని ఎంపీ వద్దిరాజు చెప్పారు. ఇందుకు కేవలం 50 లేదా 60కోట్లు రూపాయలు మాత్రమే అవుతాయని,ఇది రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద భారం కూడా కాదని సదస్సుకు హాజరైన ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రను అసోసియేషన్ అధ్యక్షుడు కల్లూరి జగన్మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు,చరణ్, శ్రీకాంత్ తదితరులు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు.సదస్సులో మరికల్ పోత సుధీర్ కుమార్, నాగసాయి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ఎంపీ రవిచంద్ర సందర్శించారు.

## ఎంపీ వద్దిరాజు స్వగ్రామం ఇనుగుర్తిలో ఉప్పలమ్మ, మైసమ్మలకు ప్రత్యేక పూజలు



ఇనుగుర్తి: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన స్వగ్రామం ఇనుగుర్తిలో కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పలమ్మ,మైసమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ రవిచంద్ర మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలోని వ్యవసాయ క్షేత్రంలో కొలువైన ఉప్పలమ్మ, మైసమ్మలకు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం పసుపు, కుంకుమలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి పూజలు జరిపారు. ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ,ఆయన అన్నలు- వదినెలు వద్దిరాజు కిషన్-శశిరేఖ,వద్దిరాజు దేవేందర్-ఇందిర,తమ్ముళ్లు వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి, వద్దిరాజు మోహన్ -వాసవి,వద్దిరాజు వెంకటేశ్వర్లు-పద్మ,సోదరి-బావ లక్ష్మీ-శీలం సత్యనారాయణ,బామ్మర్ది గూడ రాజేష్ తదితరులు అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, వద్దిరాజు శ్రీనివాస్,వద్దిరాజు నిఖిల్ చంద్ర-అనీల,వద్దిరాజు నాగరాజు,వద్దిరాజు ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్,విజయ్,మరికల్ పోత సుధీర్ కుమార్,వద్దిరాజు సహస్రిక తదితరులు ఉప్పలమ్మ, మైసమ్మలను దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా వద్దిరాజు వంశస్తులు తమ బంధుమిత్రులు,గ్రామస్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.



## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో ఆదివారం రాత్రి కేటీఆర్ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,కాలేరు వెంకటేష్, భండారు లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్,గాదరి కిశోర్, భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్,ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, రాజీవ్ సాగర్ తదితరులతో కలిసి పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ అక్టోబర్ 27: వేములవాడ, వేములవాడ రూరల్, బోయినిపల్లి, చందుర్తి నాలుగు మండలాల ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఆదివారం ఏర్పాటు చేసుకున్నారు. కార్యవర్గ అధ్యక్షులుగా సుగూరి ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు సగ్గు శేఖర్, ఉపాధ్యక్షులు దమ్ము రాము, ప్రధాన కార్యదర్శి గోస్కుల నర్సయ్య, సెక్రటరీ జోగం శేఖర్, ప్రచార కార్యదర్శి సుగుణాకర్, క్యాషియర్, రాజేష్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా నియమించుకున్నారు. ఈ సందర్భంగా నాణ్యమైన వైద్య పరీక్షలు ప్రజలకు చేస్తామని అన్నారు.



# విద్యావ్యవస్థను పట్టించుకోని రేవంత్ రెడ్డి

### ఫీజు బకాయిల విడుదల చేసే వరకు పోరాటాలు ఆగవు: ఏఐఎస్ఎఫ్



సికింద్రాబాద్, అక్టోబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, గతంలో ఫీజు బకాయిలపై ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు నేడు చేస్తున్న వాటికి ఎటువంటి పొంతన లేదని, సమస్యల పరిష్కారంలో జరుగుతున్న జాప్యం వలన విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి భవిష్యత్తుతో ఆటలాడకూడదని, వారిపట్ల వివక్ష చూపకుండా తక్షణమే విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలనీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజు హిమాయత్ నగర్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా తయారయ్యిందని, గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పాలనలో విద్యావ్యవస్థ భ్రష్టుపట్టించిందనీ, విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయడంలో వైఫల్యం చెందిన విషయాలను కాంగ్రెస్ పార్టీ ఆసరాగా తీసుకొని ఎన్నికల సమయంలో, వివిధ సందర్భాల్లో మేము అధికారంలోకి వస్తే సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తాం చేస్తాం అని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారని, విద్యార్థి యువత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీవ్రమైన కృషి చేసారనీ, ఎట్టకేలకు కాంగ్రెస్ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారన్నారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి దగ్గరే పెట్టుకున్నా అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తి అవుతున్నా విద్యారంగంలో ఉన్న సమస్యలపై ఇంతవరకు ఒక్క సమీక్ష సమావేశం నిర్వహించలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. విద్యాశాఖ రేవంత్ రెడ్డి వద్ద ఉండటం వలన రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని అందరూ భావించారనీ, నేడు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు అనేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నా, గురుకులాల్లో ఉన్న విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురైతున్నా అద్దెభవనాలలో కొనసాగుతున్న వాటికి ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో వారు వాటికి తాళాలు వేయడం, విద్యార్థులు స్వచ్ఛందంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్న అధికారుల్లో చలనం కూడా లేదని, సాంఘిక, సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చూపకపోవడం, నాణ్యతతో కూడిన భోజనం పెట్టకపోవడంతో అనేక మంది విద్యార్థులు అనారోగ్యబారిన పడటం, ఇన్ని సమస్యలు ఉన్నా ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు 7,800 కోట్లు బకాయిలు మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనోవేదన చెందుతున్నారనీ, తమ కోర్సులు పూర్తి అయినా కళాశాల యాజమాన్యాలు తమ యొక్క ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో వారు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి తక్షణమే విద్యారంగ%శీ% సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఇటికాల రామక్రిష్ణ, బానోత్ రాఘురాం, గ్యార నరేష్,నాగ జ్యోతి, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజలు కోరుకునేదే చేస్తాం

**మా ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**జిల్లా కలెక్టర్ తో కలసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్**

**సన్నరకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్**

**రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 27 : ప్రజా ప్రభుత్వంలో ప్రజలు కోరుకునేదే చేస్తాం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. ఆదివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలసి ఫ్యాక్స్ ఆధ్వర్యంలో చందుర్తి మండలంలోని సనుగుల గ్రామంలో, మూడపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని రైతును రాజు చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం అన్నారు. 20 సంవత్సరాల క్రితం దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు.

కొనుగోలు కేంద్రాల నిర్వహణను మహిళా సంఘాలకు,ఫ్యాక్స్, డీసీఎంఎస్ లకు అప్పజెప్పడం జరిగిందని,రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఉచిత విద్యుత్ పంపిణీ ఫైల్ పై తొలి సంతకం చేయడం జరిగిందని పేర్కొన్నారు. సన్నరకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.. దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రం ప్రజా ప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని రైతులకు ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేసారని తెలిపారు. సాంకేతిక సమస్య వల్ల మాఫీ కానీ రైతుల ఖాతాల్లో జమ చేయడానికి వ్యవసాయ శాఖ,బ్యాంకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఆనాడు పాదయాత్ర చేసి శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చి 1737 కోట్లు మంజూరు చేసారని తెలిపారు. మొన్నటి బడ్జెట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో 325 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.. రాజకీయంగా జన్మనిచ్చిన చందుర్తి మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని తెలిపారు.

ఏమన్నా మీరు ఎమ్మెల్యేగా అవకాశం ఉంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ గా అవకాశం ఇచ్చారని తెలిపారు.. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు వేములవాడ నియోజకవర్గం అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మంజూరైన ఒకే ఒక యారన్ డిపోను చేనేత క్లస్టర్ గా పేరొందిన వేములవాడకు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇటీవల మూడపల్లి గ్రామంలో ప్రజల సౌకర్యం నిర్మాణానికి 82 లక్షల నిధులు మంజూరు చేశానని గుర్తు చేశారు. గల్ఫ్ కార్మికులను గత ప్రభుత్వ మోసం చేసిందని తెలిపారు.. ప్రజా ప్రభుత్వంలో గల్ఫ్ కార్మికులకు జీవో తెచ్చి గల్ఫ్ లో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఐదు లక్షల వేములవాడ నియోజకవర్గం లోని మొట్టమొదటిది ఇవ్వడం జరిగింది అని తెలిపారు. గత ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ప్రజా ప్రభుత్వంలో వచ్చే రాబడి గత ప్రభుత్వం చేసిన అప్పుల వడ్డీ కట్టడానికి పోతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు కోరుకునేదే చేస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిత్య విద్యార్థి లాగా ప్రజలు అధికారులు చెప్పేది వింటూ నూతన పాలసీలను తయారు చేస్తున్నారని తెలిపారు.

## బిసి కుల గణన పై బీజేపీ వైఖరి వెల్లడించాలి

**స్పందించకపోతే డిసెంబర్ 5 , 6 తేదీల్లో ఢిల్లీని ముట్టడిస్తాం..**

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్**



కరీంనగర్ అక్టోబర్ 27(వాయిస్ టుడే)తెలంగాణ రాష్ట్ర తరహాలోనే ఇక దేశవ్యాప్తంగా కూడా జాతి గణనలో బీసీ కులగణను చేపట్టాలని బీసీ కులగణనపై బిజెపి ప్రభుత్వం తమ వైఖరిని వెల్లడించాలని , బీసీ కులగణన చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ ఇప్పుడు పూర్తిగా విస్మరించింది అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ అన్నారు. జాతి జనగణలో కులగనను చేపట్టి బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచాలన్నారు . సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50% పరిమితిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను తీసుకువచ్చిందే బిజెపి ప్రభుత్వం అని అన్నారు. ఈ ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ మూలంగా బీసీ విద్యార్థులకు మెరిట్ ఉన్నప్పటికీ ఎక్కువ మార్కులు పొందినప్పటికీ ఉద్యోగ అవకాశాలు రాలేదు కానీ ఈడబ్ల్యూఎస్ వర్గాలకు పరీక్ష రాస్తే మాత్రం ఉద్యోగాలు వస్తున్నాయని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టబోయే జాతి గణనలో బీసీ కుల గణన చేపట్టాలని లేనిపక్షంలో త్వరలో జరగబోయే మహారాష్ట్ర మరియు ఝూర?ండ్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా తక్షణమే బీసీ కుల గణన చేపట్టాలని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్కోట కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో 5 , 6 తేదీల్లో వేలాది మందితో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టి ఢిల్లీలోని ఎర్రకోట ను ముట్టడిస్తామని హెచ్చరించారు.



## తెలంగాణ కాలనీ నూతన అభివృద్ధి కమిటీ ఎన్నిక

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 27: గ్రేటర్ వరంగల్ 42వ డివిజన్ రంగశాయిపేట పరిధిలోని తెలంగాణ కాలనీకీ సంబంధించిన నూతన అభివృద్ధి కమిటీని ఆదివారం నాడు నిర్వహించిన సమావేశం లో ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షుడిగా భూక్య హరిలాల్, ప్రధాన కార్యదర్శిగా పినగాని కరుణాకర్, కోశాధికారిగా సఖినేపల్లి నారాయణ, గౌరవ అధ్యక్షులుగా కందిక కొమ్మాలు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎండి ఫషీయుద్దీన్, డి సుందర్ నాయక్, బత్తిని రాజు, సహాయ కార్యదర్శిగా రావుల రంగారావు, ఉప కోశాధికారిగా కోలా శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. అనంతరం ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ముఖ్య సలహాదారులు, ప్రచార కార్యదర్శిలు, ఆడిట్ కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ కాలనీ అభివృద్ధియే ప్రధాన అజెండాగా పనిచేస్తామని తెలిపారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా కాలనీ వాసులందరిని కలుపుకొని సమన్వయంతో పనిచేసి కాలనీ అభివృద్ధి కొరకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ కమిటీ సభ్యులను కాలనీవాసులు అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ కాలనీ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గంగులను పరామర్శించిన టీఎంకేజేఎఫ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్

కరీంనగర్. కరీంనగర్ అక్టోబర్ 27(వాయిస్ టుడే)మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మకు తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్ పటేల్, సూదల వెంకటరమణ పటేల్,సుమ పటేల్ నివాళులర్పించారు. ఆదివారం నగరంలోని గంగుల నివాసంలో మొదట లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కమలాకర్ తోపాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## గార్మీ షరీఫ్ ఉత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 27: శివనగర్ రైల్వే స్టేషన్ వద్ద గల ఆటో యూనియన్ వారి ఆధ్వర్యంలో జరిగిన గార్మిషరఫ్ ఉత్సవం మరియు అన్నదాన కార్యక్రమంలో 35, వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఆటో యూనియన్ సభ్యులకు గార్మిషరీఫ్ ఉత్సహ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ నాయకులు శ్రీరాం రాజేష్, డివిజన్ అధ్యక్షులు రేణికుంట్ల శివకుమార్, బత్తుల నవీన్ కుమార్, షౌకత్, నాగేశ్వరరావు,అంజద్,జబ్బార్,అభిద్, మాదవి, జంపా మరియు మైనార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉర్సు నరకాసుర వధ ప్రాంగణాన్ని పరిశీలించిన పోలీసు అధికారులు

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 27: ఈనెల 30, న ఉర్సుగుట్ట కుడా ప్రాంగణంలో జరుగు నరకాసుర వద ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తామని వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ అన్నారు. నరకాసుర వద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి వినతి మేరకు ఆదివారం నాడు వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ మిల్సకాలనీ సీఐ జూపూడి వెంకటరత్నం ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి లతో కలిసి ఉత్సవాల గ్రౌండ్ ను పరిశీలించడం జరిగింది. ఉత్సవాలు జరిగే విధానాన్ని ఈ సందర్భంగా మరుపల్ల రవి ఏసీపీ కి వివరించారు ప్రజాప్రతినిధులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా బ్యారికేడ్ల లను ఏర్పాటు చేయాలని ఏసీపీ కమిటీ కి తెలిపినారు. ఈ కార్యక్రమం లో మిల్స్ కాలనీ సీఐ జూపల్లి వెంకటరత్నం ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామలరావు, కోశాధికారి కనుకుంట్ల రవి, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్ లు గౌడ రామ్, కుండే రాజు, మరుపల్లశివ, కొమ్ము రాజు, దాసరి రాజులు వున్నారు.

## అరుణాచలం వెళ్ళు భక్తులకు శుభవార్త

## వేములవాడ నుండి అరుణాచలం ప్రత్యేక



వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ అక్టోబర్ 27: వేములవాడ పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు అరుణాచలం వెళ్లాలి అనుకున్న భక్తులకు శుభవార్త. వేములవాడ నుండి అరుణాచలం ప్రత్యేక బస్సును తేదీ 13.11.2024 రోజున రాత్రి 8:00(20:00) గంటలకు వెళ్లడానికి ఏర్పాటు చేయడమైనది. నవంబర్ మాసంలో ప్రత్యేకమైన కార్తీక పౌర్ణమి రోజున అరుణాచల గిరి ప్రదక్షణ కొరకు వెళ్ళు భక్తులకు బుకింగ్ సౌకర్యం ఏర్పాటు చేయబడినది. టూర్ ప్యాకేజీ కింద కాణిపాకం విఘ్నేశ్వర స్వామి దర్శనం, వెల్లూరు మహాలక్ష్మి దర్శనం అనంతరం అరుణాచలేశ్వరుని గిరి ప్రదక్షణ తరువాత తిరుగు ప్రయాణంలో ఆలంపూర్ జోగులాంబ అమ్మవారి దర్శనం అనంతరం కరీంనగర్ వేములవాడ చేరుకుంటుంది. బుకింగ్ కొరకు ఈ నెంబర్లను సంప్రదించగలరు 9959225926, 9440521412, 7382851826 నెంబర్లను సంప్రదించి అడ్వాన్సుగా బుకింగ్ చేయించుకోగలరు.



## తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

**– మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు**

జమ్మికుంట అక్టోబర్ 27 (వాయిస్ టుడే):రానున్న రోజుల్లో తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని మాజీ మంత్రి, బిజెపి రాష్ట్ర నాయకులు నేరెళ్ల ఆంజనేయులు అన్నారు. ఆదివారం రోజు జమ్మికుంట పట్టణంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ అనేక రకాల హామీలతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. అనతికాలంలోనే ప్రజల చేత చీత్కరించుకున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని మాజీ మంత్రి ఆంజనేయులు చురకంటించారు. గతంలో పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, అదోగతి పాలు చేసిందని, మాజీ మంత్రి దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్ లేదని జోస్యం చెప్పారు. తెలంగాణలో బిజెపికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని దానికి అనుగుణంగా బిజెపి కార్యకర్తలు పనిచేసి పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేపించాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు. జమ్మికుంట పట్టణంలో పెద్ద ఎత్తున బీజేపీ సభ్యత్వం చేపించిన పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్,మరియు పట్టణ కమిటీని ఆంజనేయులు అభినందించారు. మాజీ మంత్రి వెంట, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నరసింహ రాజు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు,పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, అప్పం మధు యాదవ్, మోడం రాజు, బూరుగుపల్లి రామ్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్ తదితరు పాల్గొన్నారు.



## ఉద్యమ కళాకారుల ను ఆదుకోండి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 27: ప్రభుత్వం ఉద్యమ కళాకారులను ఆదుకోవాలని జిల్లా ఉద్యమ కళాకారుల సంఘం కార్యదర్శి మొగులోజి లక్ష్మరాజం అన్నారు. ఆదివారం బోయినపల్లిలో వారు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తమ పాత్ర ఉన్నదని కానీ గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వములో 10 సంవత్సరాలు మాకు న్యాయం జరగలేదన్నారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా యందు దయతలంచి ఉద్యమ కళాకారులను గుర్తింపు నకు ఒక కమిటీ వేసి కళా కారులను తక్షణమే ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమములోజిల్లా సహాయ కార్యదర్శి కనపర్తి హనుమాండ్లు మండల కళాకారుల సంఘం అధ్యక్షులు మొగులోజు లక్ష్మీరాజం, మండల కార్యదర్శి బిల్ల వెంకనర్సు ,గాయకులు సావనపల్లి లక్ష్మీనారాయణ ,తబలిస్ట్ బిల్లా శంకర్ ,గాయకులు బిల్లా కమలాకర్,కళాకారులు మోగులోజి రమేష్,మొగులోజి ఆంజనేయులు, తదితర కళాకారులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 27: బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన దూమాల లింగయ్య వారం రోజుల క్రిందట మృతి చెందిరు.ఆదివారం రోజున వారి కుటుంబ సభ్యులను విలాసాగర్ భవన కార్మిక సంక్షేమ సంఘం తరపున వారి కుటుంబాన్ని పరామర్శించి,వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ చేసినారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దుమాల మల్లేశం,ఉపాధ్యక్షులు బొడ్డు శంకర్,గౌరవాధ్యక్షులు సుంకపాక దేవయ్య,గజ్జెల రాజు,సుంకపాక అనిల్,దోమకొండ కిరణ్,కల్లేపెల్లి సతీష్,సుంకపాక విక్రమ్ బాబు,గజ్జెల బాబు,దుమాల బాబు,సుంకపాక తిరుపతి,దొబ్బల యాదగిరి,దావ కనకయ్య పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం, 28 అక్టోబరు 2024



## నర్సింహులపేట ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడిగా ఎరనాగి వెంకన్న**

**ప్రధాన కార్యదర్శిగా కోల యాకన్న**

అక్టోబర్ 27 వాయిస్ టుడే ప్రతినిధి నర్సింహులపేట: మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ ఆవరణలో ఎన్నికల నిర్వహణ అధికారిగా చెలమల్ల కిరణ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ గౌరవ అధ్యక్షుడిగా గడ్డి యాకయ్య అధ్యక్షుడిగా ఎరనాగి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా కోల యాకన్న, ఉపాధ్యక్షులుగా సలుగు ఆనంద్, భూక్య రమేష్ సహాయ కార్యదర్శిగా ఉంగరాల సమ్మయ్య, దాడుల నివారణ కమిటీ చైర్మన్ గా నిమ్మల నరేష్, కోశాధికారి గా చిలిమెల్ల గణేష్, గౌరవ సలహాదారులుగా గౌని ఉపేందర్, చౌడవరపు శ్రీనివాస్, మేకరబోయిన నాగేశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ తోటి జర్నలిస్టు మిత్రులకి చేదోడు వాదోడుగా ఉంటూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు నూతన కమిటీ సభ్యులను పలువురు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## దంతాలపల్లి మండల నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్ష నియామకం

**- అధ్యక్షుడుగా ఎర్రబోయిన మురళి**

దంతాలపల్లి అక్టోబర్27(వాయిస్ టుడే):- :-దంతాలపల్లి మండల నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రములోని సాయి బాలాజీ గార్డెన్ లో ఆదివారం ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్బంగా అధ్యకుడిగా ఎర్రబోయిన మురళి,ప్రధాన కార్యదర్శిగా పెరుమాండ్ల విజయ్,ఉపాధ్యక్షులుగా భూతం రమేష్, కోశాధికారీగా గుగులోత్ రవి, సహాయకార్యదర్శిగా పడిదం నరేందర్, ప్రచార కార్యదర్శిగా ఏరుకొండ సాయి లను ఎన్నుకున్నారు.నూతన కమిటీ సభ్యులను పలువురు శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా నూతన అధ్యక్షుడు గా ఎన్నికైన మురళి మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్యలపై పోరాడుతు ప్రెస్ క్లబ్ ఉన్నతికై పాటుపడుతనని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న,జుంకి లాల్, కొండ.వెంకన్న, రవి, బిక్షపతి, ఉపేందర్,రాంమూర్తి, చారి,తదితరులు పాల్గొన్నారు.



## 6 మంది భక్తులు దుర్మరణం చెందడం చాలా బాధాకరం

**ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

**నివాళులర్పించిన బండారు లీలావతి**

అనంత పురం అక్టోబర్ 27 వాయిస్ టుడే : శింగనమల మండలం,నాయనపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అనంతపురంనకు చెందిన ఆరుగురు ఇస్కాన్ టెంపుల్ భక్తులు దుర్మరణం చెందడం తో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇస్కాన్ టెంపుల్ కు చెందిన శ్రీకృష్ణ భక్తులు తాడిపత్రికి వెళ్లి సంకీర్తనలు ఆలపించి తిరిగి అనంతపురం నగరానికి చేరుతుండగా కారును లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే 6 మంది భక్తులు మరణించారు. ఇస్కాన్ టెంపుల్ కు చెందిన 6 మంది భక్తులు దుర్మరణం చెందడం చాలా బాధ కరమైన విషయమని వారి కుటుంబాలకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన ఆరుగురు ఇస్కాన్ టెంపుల్ భక్తుల మృతదేహాలను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తీసుకువచ్చారు. మృతదేహాలను పోస్టుమార్టం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.టిడిపి నియోజక వర్గ మహిళా నేత బండారు లీలావతి నియోజకవర్గ నాయకులతో కలిసి అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీకి వెళ్లి మృతదేహాలను పరిశీలించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరణించిన కుటుంబాలకు టిడిపి ప్రభుత్వం కూటమి అండగా ఉంటుందని తెలిపారు.

## మధిర అసెంబ్లీ బీఎస్పీ పార్టీ సమీక్ష సమావేశం

మధిర నియోజకవర్గం అక్టోబర్ 27 వాయిస్ టుడే : మధిర అసెంబ్లీ సమీక్షా సమావేశం ఆదివారం చింతకాని మండల కేంద్రం లో అసెంబ్లీ అధ్యక్షులు గంధం వంశీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గం లోని అన్ని స్థాయిలలో పార్టీ నిర్మాణం, అలాగే డిసెంబర్ 6న జరిగే అంబేద్కర్ వర్ధంతి సభ గురించి, భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేందర్ సాహూ,జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లెపొంగు విజయ్ కుమార్ మరియు జిల్లా కార్యదర్శి, మధిర అసెంబ్లీ ఇన్చార్జి దారేల్లి రమేష్,చింతకాని మండల అధ్యక్షులు ఉసికల నవీన్ , బిఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు కమల్ రాజ్, విష్ణు,సిద్దు, ప్రవీణ్, ఆనంద్, గోవిందు,పవన్, రాకేష్ పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ సేవలు ప్రశంసనీయం

## పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



వాయిస్ టుడే- తొర్రూర్ అక్టోబర్ 27: వాసవి క్లబ్ సేవలు ప్రశంసనీయమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఇరుకుల్ల రామకృష్ణ తో కలిసి. ఆదివారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించి రీజియన్ కాన్ఫరెన్స్ గౌరీ శంకర వైభవం ప్రాంతీయ సదస్సు ప్రొద్దుటూరి సేవా పురస్కారాలు రామ ఉపేందర్ గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విఎన్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ ప్రొద్దుటూరి గౌరీ శంకర్ సభ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఇంటర్నేషనల్ వ్యాప్తంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలు ఎంతో అభినందనీయమన్నారు. ఆర్యవైశ్యులు కమ్యూనిటీగా ఏర్పడి పేద ప్రజలకు చేస్తున్న సేవలకు ఎంతో రుణపడి ఉండాలన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు పుస్తకాలు , బల్లాలు నోటి పుస్తకాలు. అనాధ మహిళలకు వృద్ధులకు నిత్యవసర సరుకులు బియ్యం. పంపిణీ. పేద విద్యార్థులకు స్కాలర్షిప్. డిగ్రీ యూనివర్సిటీ స్థాయిలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కుట్టుమిషన్లు పంపిణీ, ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ. చేతి కర్రలు, రీజన్ పరిధిలో సేవ చేస్తున్న క్లబ్ సభ్యులను అభినందించారు. పేద ప్రజలకు మరింత సేవలు అందించాలని సూచించారు. సభకు హాజరైన ముఖ్య అతిథులను శాలువా మెమెంటులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ ప్రెసిడెంట్ గార్లపాటి శ్రీనివాస్, ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ గార్లపాటి సంతోష్ కుమార్, డిస్టిక్ వైస్ గవర్నర్ వేమిశెట్టి కిషోర్ కుమార్ ప్రోగ్రాం దోమ కుంట్ల జ్ఞానేశ్వర్, ఐపిసి రామా ఉపేందర్, తోట వైద్యనాథ్, గార్లపాటి వెంకటేశ్వర్లు గంగిశెట్టి ప్రమోద్ కుమార్, రామ రామ్మూర్తి మంచినీళ్ళ నవీన్ కుమార్, గట్టు వెంకటేశ్వర్లు, పుల్లూరు శ్రీధర్, శ్రీధర్ మహేష్, చితిరాల రవి, ప్రతాపనం వెంకటేశ్వర్లు, మాడుగుల రామ్మూర్తి, కిరణ్ కుమార్, రేగురు వెంకన్న, వజినపెల్లి అనిల్ కుమార్, చిదిరాళ్ల చంద్రయ్య, బీజాల అనిల్ కుమార్, మచ్చ సురేష్, సోమయ్య, కొమరవెల్లి లింగమూర్తి, దారం గాయత్రి, దాస సాయి తేజ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి

వాయిస్ టుడే తొర్రూర్ అక్టోబర్ 27: నేడు మడికొండ సత్యసాయి కన్వెన్షన్ హాల్లో తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్ కుమార్తె దుర్గ భవాని దిలీప్ కుమార్ ల వివాహ మహోత్సవంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి హనుమానండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి వెంట.. కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వస్త్రాలంకరణ లో పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్

తొర్రూర్ అక్టోబర్ 27 వాయిస్ టూడే: ఆదివారం స్థానిక మున్సిపల్ కేంద్రం లోమహబూబాబాద్ జిల్లా అమ్మాపురము రోడ్ తిరుమల ఫంక్షన్ లో ఈ రోజు జరిగిన నూతన వస్త్రాలంకరణ లో నేషనల్ హ్యూమన్ రైట్స్ డివిజన్ సెక్రెటరీ గట్ల సతీష్-సువర్ణ,దంపతుల పుత్రిక ఐన ఐశ్వర్య నూతన పట్టు వస్త్రా అలంకరణ లో పాల్గొని కుటుంబ సభ్యులను ఆశీర్వదించిన జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్, కార్యక్రమం లో టీం-సభ్యులు తెలంగాణ రాష్ట్ర ట్రెజరర్ శ్రీరంగం నవీన్,జనరల్ సెక్రటరీ మాచర్ల శ్రీనివాస్ గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్,జిల్లా కమిటీ సభ్యులు గారె.వీరస్వామి,వజ్జ.నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ సంఘం నూతన మండల కమిటీ నియామకం

**కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాల ప్రకాష్ రాష్ట్ర కార్యదర్శి తొందూరిఎల్లన్న కండే సుధాకర్**




వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 27 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు జరిగిన సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం నూతన హుస్నాబాద్ మండల కమిటీ నిర్మాణం..... ఈరోజు హుస్నాబాద్ లోని శాతవాహన కళాశాలలో ఏర్పాటు చేసిన తెలంగాణ అంబేద్కర్ సంఘం... ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి,హుస్నాబాద్ మండలానికి నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది...మండలంలోని అంబేద్కర్ సంఘాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేయాలని కోరడం జరిగింది....ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శులు తొందూరి ఎల్లన్న,కండే సుధాకర్ హాజరై సిద్దిపేట జిల్లా కన్వీనర్ జేరిపోతుల అంజన్న ఆధ్వర్యంలో కమిటీ నిర్మాణం చేయడం జరిగింది... హుస్నాబాద్ మండల అధ్యక్షునిగా బెజ్జంకి బాబు, గ్రామం ఉమ్మాపూర్, కో కన్వీనర్స్ గా కుడ ముంజస్వామి గాంధీనగర్,చుక్క రవీందర్ పొట్లపల్లి,,కమిటీ సభ్యులుగా మెరుగు వెంకటయ్య మహమ్మదాపూర్, తాడూరి లక్ష్మణ్ పందిళ్ళ,,, జై భీమ్లతో తెలంగాణ అంబేద్కర్ సంఘం.

## జాతీయ అవార్డు అందుకున్న లక్ష్మీ సరిత రెడ్డి



అనంత పురం అక్టోబర్ 27 వాయిస్ టుడే: ప్రపంచ అత్యున్నత స్థాయి పరిమాణంతో కూడినటు వంటి. వరల్డ్ బ్యూటి అస్థటిక్ ఐకాన్ అవార్డకు భారతదేశం మొత్తం. గర్వించతగ్గ ప్రతిస్టాత్మకమైనటు వంటి వరల్డ్ బ్యూటీ , పి ఎం యూ కాంగెస్ ఇండియన్ ఎడిషనకు 2024 చెన్నై వేదికగా పార్క్ హయాత్ హొటల్ నందు నిర్వహించినటువంటి కార్యక్రమానికి అనంతపురం జిల్లాలో పేరెన్నిక కలిగినటువంటి సియా ఎస్థటిక్ క్లినిక్ మరియు బ్యూటి పార్లర్ యాజమాని ఎస్థటిషియన్ పొన్నపురెడ్డి లక్ష్మి సరితరెడ్డి ఈ అవార్డును దక్కించుకోవడం జరిగింది. 18, 19, 20 తేదిలలో జరిగిన డబ్ల్యు బి పి సిపోటీలలో ద బెస్ట్ ఎస్థటిషియన్ పి. లక్ష్మి సరిత రెడ్డి ని. ఎన్నుకోవడం జరిగింది. ప్రపంచస్థాయి 18 దేశాల బ్యూటి , పి ఎం యు కాంగ్రెస్ ఇండియా ఎడిషన్ 2024లో పాల్గొనటువంటి 18 దేశాల ప్రతినిధులకు అక్కడ విచ్చేసి నా నైపుణ్యాన్ని గుర్తించినటువంటి వివిధ దేశాల డబ్ల్యు బి పి విఅతిథులు అదే విధంగా అవార్డు కార్యక్రమానికి ముఖ్య అతిథులలైన ప్రముఖ నటుడు హీరో విశాల్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ అవార్డు వచ్చినందుకు నాకు అన్ని విధాల తోడ్పడినటువంటి జిల్లా ప్రజలకు నాకుటుంబ సభ్యులకు నా కస్టమర్ శ్రేయోభిలాషులకు పేరు పేరున ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను.


## జన చైతన్య నగర్ కాలనీ లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించిన టీడీపీ మహిళా శ్రేణులు

**కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా టీడీపీ మైనార్టీ నాయకులు బాబా ఫక్రుద్దీన్ వలి**



అనంత పురం అక్టోబర్ 27 వాయిస్ టుడే: బుక్కరాయసముద్రం, జన చైతన్య నగర్ కాలనీ యందు టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సారథ్యంలో టీడీపీ మహిళా శ్రేణులు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా టీడీపీ మైనార్టీ నాయకులు పి. తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి హాజరై, టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబా ఫక్రుద్దీన్ వలి మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ కార్డు కలిగిన కార్యకర్త మరణిస్తే మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు అందివ్వడం జరుగుతుంది. అలాగే ప్రమాద బీమా 2 లక్షల నుండి 5 లక్షల వరకు పెంచడం జరిగింది. టిడిపి కార్యకర్తల కుటుంబ సభ్యులకు విద్య, ఉపాధి ల కొరకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. టిడిపి మహిళా కార్యకర్తలకు టిడిపి సభ్యత్వ నమోదు చేసి, కార్డులను అందించారు. జనచైతన్య కాలనీలో టిడిపి కార్యకర్తల ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంచల మునీర , జిగును, ఉమా, చాపల మహబూబ్ బీ , అస్మాత్, దూదేకుల మహబూబ్ బాషా, పూల బాబా ఫక్రుద్దీన్, విఠల్, లైటింగ్ ఖాజా, అంచల ఖాసీం వలి, సాయి చైతన్య, శ్రీనివాసులు, లక్ష్మీకాంత్, మజీదు, శిక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పర్యటనలో పాల్గొన్న తహశీల్దార్ సునిత



ముదిగొండ మండలం అక్టోబర్ 27 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని చిరుమర్రి గ్రామంలో బీటీ రోడ్ శంకుస్థాపన కు డిప్యూటీ సీఎం విచ్చేసిన సందర్భంగా చిరుమర్రి గ్రామంలో రూ.6 కోట్ల 75 లక్షల రూపాయలతో చిరుమర్రి నుంచి వెంకటాపురం గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల రెవిన్యూ అధికారి తహశీల్దార్ సునిత ఎల్జిబెత్ అనంతరం ముదిగొండ మండల కేంద్రంలోని మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల లీస్టు తయారు చేయడంతో వాటిపై సంతకం చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది ఆర్ ఐ వహీదా సుల్తానా, ఆర్ ఐ ప్రసన్న కుమార్, వ్యవసాయ అధికారులు, ఎంపీఓ వాల్మీకి కిషోర్, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు సిఎం రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలి

## తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం మండలం అధ్యక్షులు

## అయిలేని సంజీవరెడ్డి డిమాండ్




వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 27 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేటజిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా ఆదివారం నాడు హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయిలేని సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణాలో తొలిదశ, మలిదశ ప్రత్యేక రాష్ట్ర సాధన పోరాటాలలో వందలాది మంది ఉద్యమకారులు బలిదానాలు చేసుకున్నారని నీళ్లు,నిధులు, నియామకాలే ఎజెండాగా పోరాడుతూ తొలిదశలో పోలీసుల తూటాలకు బలి అయితే,మలిదశలో స్వీయ బలిదానాలు చేసుకొని తెలంగాణ రాష్ట్ర సాధనకు మార్గాన్ని సుగమం చేసి రాష్ట్రం సాధించి అమరులైనారని ఆయన అన్నారు.

సకలజనుల సమ్మెలు, విద్యార్థి,రైతు, మహిళలలా పోరాటాలు, అన్ని ప్రజా సంఘాల ఉద్యమం వెరసి తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకున్న సంబరాలు కొద్ది రోజులలోనే ఆవిరై, కళలు కల్లలుగా మిగిలాయని గత కెసిఆర్ పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారుల జీవితాల గురించి ఏమాత్రం ఆలోచన చేయకుండా, వందలాది మంది అమరుల కుటుంబాలను కూడా గుర్తించ నిరాకరించి అవమానించిన పరిస్థితిని మనం చూసామని అయిలేని సంజీవరెడ్డి కెసిఆర్ పాలన పనితీరుపై నిప్పులు చెరిగారు.

గత ఆరు సంవత్సరాలకు పైగా తెలంగాణ ఉద్యమకారుల హక్కులను సాధించుకోవడానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పోరాడుతూనే ఉందిని గత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించేందుకు నిరాకరించడంతో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఎక్కడ తగ్గకుండా తడబడకుండా, భయపడకుండా ఉద్యమకారుల హక్కుల కోసం పోరాడుతూనే పోరాటంలో ముందు నడిచిన పేదలు, పేద కళాకారుల డిమాండ్లను తెలంగాణ సమాజం ముందు సజీవంగా ఉంచేందుకు కృషి చేస్తున్నారని అయిలేని సంజీవరెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ కారులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను వెంటనే అక్షరాలా అమలు చేయాలని అయిలేని సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అంకుశావలి, వలవోజు జగదీశ్వరా చారి,ఎండి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి సంస్థలో ఫిట్టర్ (ట్రైనీ) కేటగిరి-1 పోస్ట్‌ల భర్తీ కొరకు అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 27: సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఫిట్టర్ (ట్రైనీ) - కేటగిరి-1 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము రోజున సింగరేణి మహిళా డిగ్రీ పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. '123' ఖాళీలకు గాను అర్హులయిన '62' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '46' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది.

సింగరేణి మహిళా డిగ్రీ పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్‌సి పి.సామ్యూల్ సుధాకర్ జిఎం (ఈ & ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు.ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్‌సి పి.సామ్యూల్ సుధాకర్, జిఎం విజిలెన్స్ (ఈ & ఎం) కే.ప్రసాద రావు, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ కే..ప్రకాశ రావు , విజిలెన్స్ ఆఫీసర్లు షకీర్ మొహినుద్దీన్, పి.వి.ఎస్ శాస్త్రి, డివై.పిఎం లు డి.నాగేశ్వర రావు, కే.సంతోష్ కుమార్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.



## క్లౌడ్ఫై ఐటి కంపెనీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలో జాబ్ మేళా కార్యక్రమం

### జాబ్ మేళా కార్యక్రమం లో పాల్గొన్న 100 మంది నిరుద్యోగులు

### కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పొన్నం ప్రభాకర్ టీం సభ్యులు కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్ మరియు టీం సభ్యులు

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 27 హుస్నాబాద్ ప్రతినిధి సిద్దిపేట జిల్లా: హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ టీం సభ్యులు కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ మాజీ పట్టణ అధ్యక్షులు అక్కు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా ఆదివారం రోజున విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన జాబ్ మేళాలో డిగ్రీతో పాటు పై చదువులు పూర్తి చేసిన నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉద్యోగాల ఎంపి కకోసం వచ్చిన క్లౌడ్ఫైఐటి కంపనీ ప్రతినిధులు అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించి ప్రతిభ కనబరిచిన 100 మంది నిరుద్యోగులను ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు వారం రోజుల్లో హైదరాబాద్కు తీసుకెళ్లి శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ ప్రాంత నిరుద్యోగులకు 100 మందికి ఉపాధి కల్పించిన సంస్థ ప్రతినిధులకు డాక్టర్ అక్కు శ్రీనివాస్ పాటు స్థానిక నాయకులు శాలువాలతో సత్కరించారు. మరియు కార్యక్రమంలో సతీష్ శ్రీకాంత్ మరియు పొన్నం ప్రభాకర్ టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## జడ్చర్ల రెవెన్యూ డివిజన్‌గా, బాల్ నగర్‌ను మున్సిపాలిటీగా మార్చండి

### సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి




జడ్చర్ల, అక్టోబర్ 27: జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ గా మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సీఎం ను కలిసిన ఎమ్మెల్యే జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. బాలానగర్ ను మున్సిపాలిటీ గా నవాబ్ పేట్, మండలంలోని కొల్లూరు, గ్రామాన్ని జడ్చర్ల రూరల్ నీ మండల్ గా ఏర్పాటు చేయాలని కోరారు. మరియు జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ డివిజన్ కావడానికి అన్ని అర్హతలు జడ్చర్ల కు ఉన్నాయని అన్నారు . రెవెన్యూ డివిజన్ గా మారితే జడ్చర్ల ప్రాంతంలో భూ సమస్యలు పరిష్కరించడానికి, వందల కోట్ల విలువైన గైరాన్ భూదాన్ ప్రభుత్వ భూములను కాపాడుకోవడానికి అవకాశం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలో నిర్మిస్తున్న సాగు నీటి ప్రాజెక్టులను గురించి ప్రస్తావించారు. జడ్చర్ల కు రైలు, రోడ్డు వసతులు ఉన్నాయని, 44 వ నంబర్, 167 వ నంబర్ జాతీయ రహదారులు జడ్చర్ల మీదుగానే వెళు _న్నాయని, స్థానిక స్థానికేతరులు జనాభా 4.5 లక్షల వరకూ ఉందని తెలిపారు.ఈ విషయం గా సీఎం రేవంత్ రెడ్డి, సానుకూలంగా స్పందించారని, రాష్ట్రంలో కొత్త గా ఏర్పాటు చేయాల్సిన రెవెన్యూ డివిజన్లు, మండలాలను గురించి ఒక అధికారిక కమిటీ వేస్తామని, ఆ కమిటీ పరిశీలించి నివేదిక ఇచ్చిన ప్రణాళిక ప్రకారం నిర్ణయం తీసుకుంటామని అన్ని విధాలుగా పాలమూరు అభివృద్ధి కోసం కృషి చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, మహబూబ్నగర్ ఎమ్మెల్యే, యెన్నం శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.




## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు డిమాండ్

వేములపల్లి అక్టోబర్27( వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వేములపల్లి మండల అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలంలో తమ జీవితాలను పణంగా పెట్టి ఉద్యమం కోసం పోరాడిన ప్రతి ఒక్క ఉద్యమకారుడికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రకటించిన విధంగా 200 గజాల స్థలం, 25000 పెన్షన్ ఇస్తామని ప్రకటించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాస్.బొడ్డుపల్లి రామకృష్ణ తండు నగేష్ ఒలికి వెంకన్న ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



## నవంబర్ 3న ఎస్సీ ఎస్టీ బిసి ఆత్మగౌరవ సభకు తరలిరండి

మహబూబ్నగర్ జిల్లా అక్టోబర్ 27: జడ్చర్లబీనవాబ్ పేట మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చౌరస్తా దగ్గర ధర్మసమాజ్ పార్టీ మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 3 తేదీన హైదరాబాదులో జరగబోయే విద్య వైద్యం ఉపాధి అనే మాహా సమ్మేళనం ప్లినరి సమావేశానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. బీసీ ఎస్సీ ఎస్టీలందరికి విద్య వైద్యం ఉపాధి అన్ని రంగాలలో సామన్యాయం జరగాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ఆంజనేయులు, జి.అంబేడ్కర్, కె.శ్రీనివాసులు, కృష్ణయ్య, డప్పు ప్రసాద్, రమేష్, నరసింహ, కరుణాకర్, జి.రమేష్, రాజు, పాల్గొనడం జరిగింది.



## జాతీయ మానవ హక్కుల మండలి ఎన్జీవో ఆధ్వర్యంలో మానవ హక్కుల అవగాహన సదస్సు

### కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెందోట భూ శంకర చారి

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 27 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు జాతీయ మానవ హక్కుల మండలి జాతీయ అధ్యక్షులు ఐలేని శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షులు సందీప్ రావు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు దేగల శ్రీనివాసరావు పలు ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో జిల్లా సభ్యులు ఆదివారం రోజున హుస్నాబాద్ లో నీ ఉద్యోగుల విశ్రాంతిభవనంలో సమావేశానికి హాజరై ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీవో )సిద్దిపేట జిల్లా సభ్యులకు ఐడి కార్డులు నియామక పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా మానవ హక్కుల గురించి వాటి పరిరక్షణ గురించి మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాల నియంత్రణ గురించి ,గంజాయి మత్తు పానీయాల కు బానిసలు అవుతున్న యువత గురించి, సమాజంలో జరుగుతున్న అవినీతి పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయం జరిగినప్పుడు మానవ హక్కులు వారికి ఎప్పుడు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేశారు, సమాచార హక్కు చట్టం 2005 గురించి తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రకృతిలో భాగంగా బాలుర ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటడం జరిగింది, పర్యావరణ రక్షణ గురించి పలు విషయాలు తెలియజేశారు, ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెందోట భూశంకర చారి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ వరియోగులు అనంతస్వామి అడిషనల్ జనరల్ సెక్రెటరీ కట్కోజుల భూశంకర్ చారి, కోఆర్డినేటర్ వరయోగుల వెంకటేశ్వర స్వామి, డిస్టిక్ ఆర్గనైజర్ గాదాసు రాంప్రసాద్, డిస్టిక్ కన్వీనర్ ఆకోజు అరుణ్, డిస్టిక్ లీగల్ అడ్వైజర్ ఇల్లందుల తిరుపతి ,ఉమెన్ వింగ్ డిస్టిక్ కన్వీనర్ పి. కృష్ణవేణి,W.P డిస్టిక్ లీగల్ అడ్వైజర్ మాధవి , కోడూరి శ్రీదేవి హుస్నాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు ఎదులాపురం నవీన్ ,కో కన్వీనర్ చిలుపురి రాజేష్ ,హుస్నాబాద్ మండల అధ్యక్షులు వెల్దండి సంతోష్ ,కో ఆర్డినేటర్ వేల్పుల నాగార్జున, నియోజకవర్గ ఉపాధ్యక్షులు వేముల వెంకటరమణ, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.ం




## సిపిఎం సీనియర్ సభ్యురాలు పోచమ్మ మృతి

### నివాళ్లు అర్పించిన జూలకంటి

మిర్యాలగూడ అక్టోబర్ 27( వాయిస్ టుడే) మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ కు చెందిన సిపిఎం సీనియర్ సభ్యురాలు పర్వతం పోచమ్మ (82) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సందర్శించి పూలమాలలు వేసి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం పోచమ్మ విశేష కృషి చేశారన్నారు ఆమె మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం నాయకులు దేశిరం నాయక్, మేకల నిరంజన్ మనర్, కుంచెం ఎల్లయ్య, కోటయ్య, వెంకటయ్య,జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## సస్పెండ్ అయిన పోలీసులను తిరిగి విధులకు తీసుకోవాలి ఆరో బెటాలియన్ టి ఎస్ ఎస్ పి పోలీసులు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 27: ఆరో బెటాలయం చేతకొండ టీఎస్ఎస్పి పోలీసులు స్వచ్ఛందంగా సస్పెండ్ అవుతామని టీఎస్పీఎస్పీ కమాండెంట్ కి ఆదివారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఏక్ పోలీస్ ఏక్ స్టేట్ అని నినాదంతోటి రాష్ట్రవ్యాప్తంగా 13 బెటాలియన్లలో ధర్నా చేపట్టారు మట్టి పని చేస్తూ చెట్లను నరికిస్తూ పాలేరు పని చేస్తున్నామని వెట్టి చాకిరీ చేస్తూ కుటుంబాలకు భార్య పిల్లలకు దూరంగా ఉండి ఉద్యోగాలు చేస్తూ బాధలు పడుతున్నామని రాష్ట్రంలో అన్ని పోలీసులు లాగానే మాకు డ్యూటీలు ఇచ్చి ఉద్యోగాలు చేయించాలని పిల్లలు తండ్రిని గుర్తు పట్టని విధంగా ఉద్యోగాలు చేస్తున్నమని ఆరో బెటాలియన్ టిఎస్పిఎస్పి పోలీసులు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర వ్యాప్తంగా 39 టీఎస్ఎస్పి పోలీసులను సస్పెండ్ చేశారని అందులో ఆరో బెటాలియన చాత కొండ నందు ఆరుగురు పోలీసులు సస్పెండ్ చేశారని అందులో ధర్నాలో పాల్గొనని వారిని కూడా సస్పెండ్ చేయటం దుర్మార్గమైన చర్యని ఆరోపించారు సస్పెండ్ అయిన వారిని తిరిగి విధులకు తీసుకోవాలని తీసుకొనని పక్షంలో స్వచ్ఛందంగా సస్పెండ్ అవుతామని మా డిమాండ్స్ నెరవేర్చే వరకు పోరాటం ఉధృతం చేస్తామని ఆరో బెటాలియన్ పోలీసులు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర డిజిపి స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు.

## డాక్టరేట్ వచ్చిన సందర్భంగాఎమ్మెల్యే కు సత్కారం



మక్తల్ అక్టోబర్ 27 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ శాసన సభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరిని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా మర్యాద పూర్వకంగా కలిసి డాక్టరేట్ వచ్చిన సందర్భంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వ మాట్లాడుతూ ఎమ్మెల్యే చేసినటువంటి సేవలకు సరియైన గుర్తిపు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో మరిన్ని గొప్ప పదవులు చేపట్టి మక్తల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నంబర్ వన్ చేయుటకు భగవంతుడు శక్తి సామర్థ్యాలు ఇవ్వాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,విద్యావంతులు యెగ్నేశ్వర్ రెడ్డి,చిన్న నర్సింహా,మారుతి,నాగరాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగళం-మనస్వరం
హైదరాబాద్
సోమవారం, 28 అక్టోబరు 2024



## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 27 2024 (వాయిస్ టుడే) : నెన్నెల మండల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపిల్ల కల్యాణానికి ఏ కష్టం రాకూడదని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆర్థిక సహాయం అందించి ప్రతి ఇంటి ఆడబిడ్డ తమ ఆడబిడ్డ గా భావించి ఆదుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. అనంతరం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి చేతుల మీదుగా నెన్నెల, మైలారం, దమ్మిరెడ్డి పెట్, జెండా వెంకటాపూర్, కొత్తూరు గ్రామ పంచాయతీల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి పథకం కింద ఏడుగురికి చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో, నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,




## స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని వినతి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 27 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలోని బాలుర ఎస్సీ హాస్టల్ నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ చేపట్టారు.అనంతరం ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో 8300 కోట్లకు పైగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. బెల్లంపల్లిలో ఎస్సీ హాస్టళ్లు శిధిలావస్థకు చేరాయని ఎమ్మెల్యే కు వివరించారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వారికి అన్ని విధాల హాస్టల్లో సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యేని కోరారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## యాదాద్రి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్న దేవాదాయ శాఖా మంత్రి కొండ సురేఖ

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదగిరి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆలయ ఆచారం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఆలయ అర్చకులు వేదపండితులు ఈఓ భాస్కరరావు..టెంకాయ మొక్కులు తీర్చుకున్నారు. ధ్వజ స్థంభన్ని నమస్కరించుకుని.స్వామివారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదపండితులు వేదమంత్రాలతో వారిని ఆశీర్వదించారు. ఆలయ ఈఓ భాస్కరరావు స్వామివారి అభిషేక మహా ప్రసాదం లడ్డూను అందజేశారు.

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 27 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణం లోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత ఆధ్వర్యంలో మునిసిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిదులుగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, జిల్లా పాలన అధికారి కుమార్ దీపక్, ఆర్.డి. ఓ హరికృష్ణ హాజరైయారు. పట్టణానికి సంబందించిన పలు అంశాలు, సమస్యలను కౌన్సిల్ సభ్యులు సభ ద్రుష్టి కి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ పట్టణం లోని ప్రతి సమస్యను పరిష్కరించి, పట్టణ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రావు, మున్సిపల్ అధికారులు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు..







# అధికారికంగా సదర్ సమ్మేళనం జరపడం సంతోషం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు**

**యాదవుల అభివృద్ధికి సర్కారు కట్టుబడి ఉంది**

**టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్**

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 27 బోడుప్పల్: యాదవ సోదరులు దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసుకునే సదర్ ఉత్సవాలను ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుకోవడం సంతోషకరమైన అంశమని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. ఆదివారం నాడు ఇందిరా పార్క్ వద్ద ఏర్పాటు ఏర్పాటు చేసిన సదర్ సమ్మేళనం కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నేడు హైదరాబాదు, శివారు ప్రాంతాల అభివృద్ధిలో యాదవుల పాత్ర చాలా వరకు ఉందని అన్నారు. సదర్ అనేది యాదవుల ఖదార్ అని అందుకే ప్రతి దీపావళి పండుగ సందర్భంగా సదర్ ఉత్సవాలు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో కూడా యాదవులకు కాంగ్రెస్ పార్టీ సర్కారు సముచిత స్థానం ఇవ్వాలని కోరారు.

## మరొకసారి డిప్యూటీ సీఎం కి వినతిపత్రం అందజేసిన యజ్ఞేష్, సత్యార్థ ఆచార్యులు

**గతంలో కూడా అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో దేవాలయ అభివృద్ధి కొరకు భట్టి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది**

**సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం హర్షం వ్యక్తం చేసిన భక్తులు**



ముదిగొండ మండలం అక్టోబర్ 27 వాయిస్ టుడే: ముదిగొండ మండల కేంద్రంలోని లక్ష్మీ నృసింహ స్వామి క్షేత్రం గుట్ట దేవాలయ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించి పురాతన కాలం నుండి ఉన్న దేవాలయానికి అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని కోరుతూ బీటి రోడ్ శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా రొంపిచర్ల సత్యార్థ, యజ్ఞేష్ ఆచార్యులు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి వినతి పత్రం అందజేశారు అలాగే గతంలో కమలాపురం గ్రామంలో వనం నరసింహారావు స్వగృహంలో అఖిల పక్ష నాయకులు, అర్చకుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.. ఈ విషయాన్ని గుర్తించుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తప్పకుండా ఆలయ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించి పురాతన ఆలయానికి మెరుగులు దిద్దే దిశగా అడుగులు వేద్దాం అని తప్పకుండా చేద్దాం అని హామీ ఇచ్చారు దీంతో మండల ప్రజలు,నాయకులు,భక్తులు,అర్చకులు డిప్యూటీ సీఎం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రామకృష్ణాపూర్ అక్టోబర్ 27(వాయిస్ టుడే) వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకే చోట చదువుకున్నారు. పదోతరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా మరి కొంతమంది వ్యాపారం ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని చైతన్య హై స్కూల్ పాఠశాలలో 2001- 2002 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం పట్టణంలోని ఆర్కే సి ఓ ఏ క్లబ్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. అనంతరం మృతి చెందిన గురువులు,స్నేహితులకు నివాళు లర్పిస్తూ మౌనం పాటించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు హెడ్మాస్టర్ అర్జయ్య, కుమార్, సురేందర్, పుట్నాల శ్రీనివాస్, పద్మజ ,నయోమి యహాను, శంకర్ ,శ్రీనివాస్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకే చోట చేరడంతో సందడి నెలకొంది. ఇకనుంచి అందరూ టచ్ లో ఉండాలంటూ ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు.

## తపస్ మక్తల్ గౌరవ అధ్యక్షులుగా నర్సిరెడ్డి



మక్తల్ అక్టోబర్ 27 వాయిస్ టుడే ప్రతినిధి: ఇటీవల జరిగిన బదిలీలు పదోన్నతుల వల్ల ఖాళీ ఏర్పడిన మక్తల్ మండల కార్యవర్గ బాధ్యతలను జిల్లా శాఖ ఆధ్వర్యంలో పూర్తి చేశారు. ఈ కార్యవర్గంలో మండల గౌరవ అధ్యక్షులుగా నర్సిరెడ్డి, సహకార కార్యదర్శిగా రాజాంజనేయులు, మండల మహిళా కన్వీనర్ గా వీణ, మండల సమన్వయకర్తగా నర్సిములు, మండల కార్యవర్గ సభ్యులుగా మంగులాల్, ప్రవర్ధన్ రెడ్డి, శివ ,ప్రకాష్, ధన్ సింగ్, అంజప్ప లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి నరసింహ వారిని అభినందించారు. కార్యక్రమంలో మక్తల్ అధ్యక్ష కార్యదర్శులు రవీందర్ రాకేష్ కుమార్ తపస్ నాయకులు వెంకట్రాములు, రామాంజనేయులు, రవీందర్ రెడ్డి,జగదీష్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షుడిగా గాలి రాము గౌడ్




ముదిగొండ మండలం అక్టోబర్ 27 వాయిస్ టుడే : తెలంగాణ ఉద్యమంలో ముదిగొండ మండలంలో కీలకంగా పనిచేసి తెలంగాణ వస్తేనే మన బతుకులు మారుతాయి కేసీఆరే దేవుడని నమ్మి టిఆర్ఎస్ పార్టీలో ఉంటూ మండలంలో చిరుమర్రి గ్రామంలో తెలంగాణ ఉద్యమంలో పనిచేస్తూ తెలంగాణ కోసం ఎన్నో సకల జనుల సమ్మె వంటావార్పు రైలు రోకో అంతేకాకుండా సమైక్యాంధ్ర ఉద్యమం ఆంధ్రా ఉద్యోగులు అశోక్ బాబు ఉద్యోగులు చేసి హైదరాబాదులో సభ పెడితే ఆ సభను అడ్డుకొని జై తెలంగాణ అని తెలంగాణ వానిని వినిపించి మండలంలో పలుచోట్ల శ్రీకృష్ణ కమిటీ పర్యటనలో సమైక్యాంధ్రలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ ఎన్నో లెటర్లు ఇచ్చారు. అప్పటి మధిర టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బొమ్మెర రామ్మూర్తి వెంట ఉంటూ ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నల్లజెండా ఎగరేసిన బొమ్మెర రామ్మూర్తి నాయకత్వంలో పనిచేసేన నాటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నేలకొండపల్లి మండలం ముచ్చుగూడెం రచ్చబండని అడ్డుకొని రొచ్చబండ అంటూ జై తెలంగాణ అని తెలంగాణ అస్తిత్వాన్ని తెలిపిన గాలి రాము గౌడ్ నాటి టిఆర్ఎస్ పార్టీ వలస వచ్చిన నాయకులకు అగ్ర తాంబూలం ఇచ్చి ఉద్యమకారులకు అన్యాయం చేసిందని కనీసం నేటి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తెలంగాణ ఉద్యమకారులకు అందేలా పనిచేస్తామని ప్రతి ఒక్క ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలాన్ని 10 లక్షల ఆర్థిక సహాయం, పెన్షన్, గుర్తింపు కార్డు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని లేకుంటే మరో ఉద్యమం తెలంగాణలో వస్తుందని తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షులు గాలి రాము గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షుడుగా పదవీ బాధ్యతలు ఇచ్చినటువంటి జిల్లా అధ్యక్షుడు పసుపులేటి నాసరయ్యకు,తెలంగాణ ఉద్యమకారులకు ధన్యవాదాలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన అంజయ్య గౌడ్

ముదిగొండ మండలం అక్టోబర్ 27 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని సువర్ణాపురం గ్రామంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ముదిగొండ మండల కమిటీ పై సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఉద్యమ కారుల జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా పసుపులేటి నాసరయ్యను బీసీ సంక్షేమ సంఘం మధిర నియోజకవర్గ అద్యక్షులు గడ్డం అంజయ్య గౌడ్ వారిని మర్యాదాపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.. అలాగే ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తూ నిజమైన ఉద్యమకారులకు గుర్తింపు వచ్చేలా పాటు పడాలని, నిత్యం ఉద్యమ కారులకు అందుబాటులో ఉంటూ హామీలు అమలు చేసే దిశగా అడుగులు వేయాలని అన్నారు.

